నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ శుక్రవారం 22-5-2020 RNI No.52865/93·Postal No\.H/SD/258/2018-201 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 సంపుటి : 26 సంచిక: 254 పేజీలు: 4 వెల: రూ. 1/-

బెంగాల్‌కు దేశం యావత్తు అండగా నిలుస్తుంది: ప్రధాని మోదీ

న్యూఢిల్లీ: అంఫాన్ తుఫాను వల్ల తీవ్రంగా ప్రభావితమైన పశ్చిమబెంగాల్ రాష్ట్రానికి దేశం యావత్తు అండగా నిలుస్తుందని ప్రధాని నరేంద్రమోదీ పేర్కొన్నారు. బెంగాల్‌లో తుఫాను సృష్టించిన విధ్వంసానికి సంబంధించి మీడియాలో ప్రసారమవుతున్న వీడియోలు పరిస్థితి తీవ్రతను తెలియజేస్తున్నాయని ప్రధాని ట్వీట్ చేశారు. ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో కేంద్రం అన్ని విధాలుగా బెంగాల్‌కు సహకరిస్తుందని, బెంగాల్ ప్రజల క్షేమం కోసం దేశం ప్రార్థిస్తున్నదని మోదీ ట్విట్టర్లో పేర్కొన్నారు. పశ్చిమబెంగాల్‌లో పరిస్థితిని చక్కదిద్దేందుకు చేపట్టాల్సిన అన్ని చర్యలు కొనసాగుతున్నాయని ప్రధాని తెలిపారు. తుఫాను తీరాన్ని తాకడానికి ముందే నేషనల్ డిజాస్టర్ రిలీఫ్ ఫోర్స్ (ఐఆఖీఈ)బెంగాల్‌కు చేరుకుని ముందు జాగ్రత్త చర్యలు చేపట్టిందని ఆయన వెల్లడించారు. ప్రస్తుతం తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో ఐఆఖీఈ బలగాల రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతున్నదని, ఉన్నతాధికారులు ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తున్నారని ప్రధాని ట్వట్టిర్‌లో పేర్కొన్నారు.

తెలంగాణలో కరోనా టెస్టులపై కేంద్రం సీరియస్

నిబంధనలకు విరుద్ధంగా పరీక్షల నిర్వహణ

సిఎస్‌కు లేఖలో తెలిపిన కేంద్ర ఆరోగ్యశాఖ కార్యదర్శి

న్యూఢిల్లీ,మే21(ఆర్ఎన్ఎ): తెలంగాణలో కరోనా పరీక్షల నిర్వహణపై కేంద్ర ప్రభుత్వం మరోమారు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. ఇప్పటికే లేఖ ద్వారా తన అసమనం వ్యక్తం చేఇసన కేంద్రం మరో లేఖను రాసింది. దేశంలో అన్ని రాష్ట్రాలు పెద్ద ఎత్తున పరీక్షలు నిర్వహిస్తుంటే.. తెలంగాణలో కేవలం 21వేల టెస్టులు మాత్రమే జరిగాయని కేంద్రం ఆగ్రహం వ్యక్తం చేసింది. కరోనాపై ఇంతే నిర్లక్ష్యంగా ఉంటే భవిష్యత్‌లో తీవ్ర నష్టం ఎదుర్కొక తప్పదని హెచ్చరించింది. ఈ మేరకు తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేష్ కుమార్‌కు కేంద్ర ఆరోగ్యశాఖ కార్యదర్శి గురువారం లేఖ రాశారు. వైరస్ వ్యాప్తిని కట్టడి చేయాలంటే ఐసీఎంఆర్ నిబంధనల మేరకు పరీక్షలు నిర్వహించాలని తెలంగాణ ప్రభుత్వానికి కేంద్రం సూచించింది. దేశ సగటుతో పోలిస్తే రాష్ట్రంలో చాలా తక్కువ పరీక్షలు నిర్వహిస్తున్నారని మండిపడింది. ఇక కేంద్ర ఆరోగ్యశాఖ రాసిన లేఖపై రాష్ట్ర ఆరోగ్యశాఖా మంత్రి ఈటల రాజేందర్ స్పందించారు. రాష్ట్రంలోని పరిస్థితులకు అనుగుణంగా కరోనా పరీక్షలు చేస్తున్నామని తెలిపారు. అలాగే ఐసీఎంఆర్ నిబంధల ప్రకారమే కరోనా పరీక్షలు జరుగుతున్నాయని మంత్రి స్పష్టం చేశారు. పరీక్షలపై ప్రజలెవరూ ఆందోళన చెందటం లేదని వివరించారు. కాగా కేంద్రం ఇటీవల ప్రకటించిన ఉద్దీపన ప్యాకేజీపై తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ బహిరంగంగానే తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. కేంద్రం ప్రకటించిన ప్యాకేజీ అంతా అబద్ధమంటూ కేసీఆర్ విమర్శలు చేశారు. దీనిపై రాష్ట్ర రాజకీయ వర్గాల్లో పెద్ద ఎత్తున చర్చ జరుగుతున్న క్రమంలోనే కరోనా టెస్టులపై కేంద్రం అసంతృప్తి వ్యక్తం చేయడం ఆసక్తికరంగా మారింది.

అంఫాన్ ధాటికి 12మంది మృత్యువాత

కొనసాగుతున్న తుఫాన్ తీవ్రత

సహాయక చర్యలు ముమ్మరం

కోల్‌కతా,మే21(ఆర్ఎన్ఎ): బెంగాల్ తీరాన్ని తాకిన అంఫాన్ తుఫాన్.. ఆ రాష్ట్రంలో బీభత్సం సృష్టిస్తున్నది. తుఫాన్ వల్ల ఇప్పటి వరకు 12 మంది చనిపోయారు. బలమైన ఈదురుగాలులు, వర్షాలకు.. వేలాది ఇండ్లు ధ్వంసం అయ్యాయి. కరోనా వైరస్ ఆంక్షల నేపథ్యంలో.. సహాయక చర్యలు అంతంతగానే సాగుతున్నాయి. బెంగాల్ తీరం వద్ద సుమారు గంటలకు 185 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తున్నాయి. కరోనా వైరస్ కన్నా అంఫాన్ తుఫాన్ ప్రభావమే ఎక్కువగా ఉన్నట్లు బెంగాల్ సీఎం మమతా బెనర్జీ అన్నారు. అంఫాన్ నష్టం సుమారు లక్ష కోట్ల వరకు ఉంటుందని ఆమె అంచనా వేశారు. దాదాపు అయిదు లక్షల మందిని షెల్టర్ హోమ్‌లకు తరలించారు. ఒడిశాలో కూడా లక్షకు పైగా మందిని షెల్టర్ హోమ్స్‌కు పంపించారు. అతి తీవ్ర తుఫాన్‌గా మారిన అంఫాన్.. అల్పపీడనంగా మారనున్నట్లు ఐఎండీ అధికారి తెలిపారు. బెంగాల్ నుంచి ఈశాన్య దిశగా బంగ్లాదేశ్ వైపు తుఫాన్ ప్రయాణిస్తున్నది. సుమారు గంటలకు 30 కిలోమీటర్ల వేగంతో అంఫాన్ ప్రయాణిస్తున్నట్లు ఐఎండీ చెప్పింది. కోల్‌కతా ఎయిర్‌పోర్ట్‌లో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి.

తెలంగాణలో వైరస్ మృతుల శాతం2.1 మాత్రమే

ఇతర ప్రాంతాలతో పోలిస్తే అతి తక్కువన్న ఈటెల

మొబైల్ కొవిడ్-19 ఐసీయూ వాహనాన్ని ప్రారంభించిన మంత్రి

హైదరాబాద్,మే21(ఆర్ఎన్ఎ): తెలంగాణలో కరోనా వైరస్ సంక్రమించిన వారిలో 2.1 శాతం మంది మృతి చెందారని రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి ఈటల రాజేందర్ వెల్లడించారు. దేశంలో 3.5 శాతం మంది, అమెరికాలో 6 శాతం మంది చనిపోయారని పేర్కొన్నారు. కోఠిలోని డీఎంహెచ్‌వో కార్యాలయంలో మొబైల్ కొవిడ్-19 ఐసీయూ వాహనాన్ని మంత్రి ఈటల రాజేందర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ ఇతర రాష్ట్రాలు,దేశాలతో పోలిస్తే మనవద్ద మరణాల రేటు తక్కువన్నారు.

రోనా వైరస్ రాకూడదని.. తీవ్రత ఉండకూడదని కోరుకుంటున్నాం. ప్రపంచ ఆరోగ్య సంస్థ, ఐసీఎంఆర్ నిబంధనల ప్రకారం.. ఒక వ్యక్తికి కరోనా పాజిటివ్ కేసు వస్తే 14 రోజుల పాటు ఐసోలేషన్ చేసి ఆ తర్వాత మరోసారి పరీక్షలు నిర్వహించాలి. అప్పుడు నెగిటివ్ వస్తే.. మళ్లీ 24 గంటల తర్వాత పరీక్ష చేసి నెగిటివ్ వస్తే అతన్ని ఇంటికి పంపవచ్చు. కానీ కేరళలో ఓ మహిళకు 14 రోజుల తర్వాత 19 సార్లు టెస్టులు చేస్తే అన్నిసార్లు పాజిటివ్ వచ్చింది. ఆస్పత్రిలో చేరాక ఏడో రోజు వరకు లక్షణాలు లేకుండా పరీక్షలు అక్కర్లేదు అని కేంద్రం చెప్పింది. బాధితులను 14 రోజులు హోం క్వారంటైన్‌కు పంపాలని చెప్పినట్లు మంత్రి గుర్తు చేశారు. కరోనా సోకిన వారి ఇంట్లో అందరికీ పరీక్షలు చేయాలని చెప్పింది. లక్షణాలు ఉంటే మాత్రం సెకండరీ పరీక్షలు చేయాలని చెప్పినట్లు మంత్రి తెలిపారు. తెలంగాణలో 100 మందికి కరోనా టెస్టులు చేస్తే 6 మందికి మాత్రమే పాజిటివ్ వస్తుందన్నారు. ఐసీఎంఆర్ నిబంధనల ప్రకారమే ప్రభుత్వం ముందు కెళ్తుందని మంత్రి ఈటల రాజేందర్ స్పష్టం చేశారు.

ఎక్కడా నిర్లక్ష్యం లేదు: ఈటెల

గాంధీ ఆస్పత్రిలో కరోనా పాజిటివ్ వ్యక్తి దహనంపై మంత్రి ఈటెల రాజేందర్ స్పందించారు. మొదట్లో కోవిడ్‌తో చనిపోయిన వారి దహనం చేయడానికి భయపడ్డారని తెలిపారు. ఆస్పత్రిలో చేరిన 24 గంటల్లో చనిపోయారని...ఆయన కుమారుడు అదే రోజు ఆస్పత్రికి వచ్చాడని..1న చనిపోయాడని అన్నారు. మధుసూదన్ మృతి గురించి పోలీసులకు చెప్పామన్నారు. భార్యకు తెలిస్తే షాక్‌లోకి వెళ్లే ప్రమాదం ఉందని కుటుంబానికి చెప్పలేదన్నారు. ఆ సమయంలో కుటుంబం అంతా ఆస్పత్రిలోనే ఉండటం వల్ల తామే దహన సంస్కారాలు చేసినట్లు తెలిపారు. వాళ్ళకి ఆరోగ్యం కుదుటపడిన తర్వాత మాట్లాడటం సరికాదన్నారు. మృతదేహాన్ని ఫ్రీజర్‌లో పెట్టే పరిస్థితి లేదన్నారు. అప్పటికే ఒకరిని కోల్పోయారని...మరొకరి మృతి చెందారని చెప్తే తట్టుకోలేరని వాళ్ల సన్నిహితులు అన్నారని మంత్రి ఈటెల రాజేందర్ పేర్కొన్నారు.

కరోనాతో చనిపోయిన వ్యక్తులను వారి కుటుంబ సభ్యులు తీసుకెళ్లనప్పుడు మున్సిపల్ సిబ్బందే దహన సంస్కారాలు చేసిందని గుర్తు చేశారు. అమెరికా, ఇటలీ లాంటి దేశాల్లో కూడా కరోనా మృతుల దహన సంస్కారాలను అధికారులే చేశారు. గాంధీ ఆస్పత్రి డాక్టర్లు ప్రాణాలకు తెగించి కరోనా బాధితులకు చికిత్స చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వంపై, గాంధీ వైద్యులపై విమర్శలు చేయడం సరికాదు అని మంత్రి అన్నారు.

వనస్థలిపురంలో కుటుంబం మొత్తానికికి కరోనా పాజిటివ్ వచ్చింది. ముందుగా కుటుంబ పెద్ద మధుసూదన్‌కు కరోనా రాగా మొదట కింగ్ కోటికి తరలించిన అధికారులు ఆ తరువాత కోవిడ్ హాస్పిటల్ అయిన గాంధీకి తరలించారు. అయితే కరోనా నుండి కోలుకున్న మిగతా కుటుంబసభ్యులు ఇంటికి చేరుకోగా మధుసూదన్ మాత్రం ఇంటికి రాలేదు, దీంతో హాస్పిటల్ సిబ్బందిని భార్య మాధవి ప్రశ్నించగా, పొంతన లేకుండా ఒకసారి చనిపోయాడని, మరోసారి వెంటిలేటర్ పై ఉన్నాడని సమాధానం ఇచ్చినట్టు చెబుతున్నారు. అయితే కుటుంబసభ్యుల అనుమతి లేకుండా మధుసూదన్ మృతదేహాన్ని ఇవ్వకుండా జీహెచ్ఎంసీ అంత్యక్రియలు నిర్వహించినట్టు తెలుసుకుని విషయాన్ని ట్విట్టర్ ద్వారా కేటీఆర్ కు టాగ్ చేశారు మాధవి. దీంతో వెంటనే ఘటనపై స్పందించిన గాంధీ సుపరీడెంట్, మే 1న మధుసూదన్ చనిపోయినట్టు నిర్ధారించారు. మృతదేహాన్ని పోలీసులకు ఇచ్చినట్టు పేర్కొన్నారు. అయితే కుటుంబసభ్యుల రాక కోసం ఎదురు చూడకుండానే మృతదేహానికి అంత్యక్రియలు పూర్తి చేసినట్టు పేర్కొన్నారు. ఈ విషయంలో నిర్లక్ష్యం జరగలేదన్న ఆయన ఆసుపత్రిలో అడ్మిట్ అయే నాటికే మధుసూదన్ అనే వ్యక్తి ఆరోగ్యం క్షీణించిదని, ఆసుపత్రిలో అడ్మిట్ అయిన 23 గంటల్లో వ్యక్తి చనిపోయాడని పేర్కొన్నారు. కోవిడ్ నిబంధనల ప్రకారం డెడ్ బాడీ ని కుటుంబ సభ్యులకు చెప్పే పోలీసులకు ఇచ్చామని కుటుంబ సభ్యుల నుండి తీసుకున్న సంతకాలు కూడా మా రికార్డ్స్‌లో ఉన్నాయని ఆయన చెబుతున్నారు. కుటుంబ సభ్యులు దహన సంస్కారాలకి ముందుకు రాకపోతే జీహెచ్ఎంసీ చేస్తుందని ఆయన పేర్కొన్నారు.

బయోడైవర్సిటీ జంక్షన్.. ఫస్ట్ లెవల్ ఫ్లైఓవర్ ప్రారంభం

గచ్చిబౌలీ వద్ద బయోడైవర్సిటీ ఫస్ట్ లెవల్ ఫ్లై ఓవర్‌ను ప్రారంభించిన మంత్రి కెటిఆర్. చిత్రంలో మంత్రి సబితా ఇంద్రారెడ్డి, మేయర్ బొంతు రామ్మోహన్ తదితరులు ఉన్నారు.

హైదరాబాద్,మే 21: నగరంలోని బయోడైవర్సిటీ జంక్షన్ వద్ద నిర్మించిన ఫస్ట్ లెవల్ ఫ్లైఓవర్‌ను మున్సిపల్‌శాఖ మంత్రి కేటీఆర్ ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మంత్రి సబితా ఇంద్రారెడ్డి, ఎంపీ రంజిత్ రెడ్డి, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, మేయర్ బొంతు రామ్మోహన్, జీహెచ్ఎంసీ కమిషనర్ లోకేష్ కుమార్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

ఈ ఫ్లైఓవర్ అందుబాటులోకి రావడంతో గచ్చిబౌలి నుంచి మోహిదీపట్నం వైపు రాయదుర్గం వెళ్లే వాహనదారులకు ట్రాఫిక్ ఇబ్బందులు తొలగిపోనున్నాయి. 690 మీటర్ల పొడవు, 11.50 మీటర్ల వెడల్పు గల మూడు లేన్ల ఫ్లైఓవర్ నిర్మాణానికి రూ. 30.26 కోట్లు వ్యయం అయినట్లుగా సమాచారం. ఈ ఫ్లైఓవర్ పూర్తిత్తో ఎస్ఆర్‌డీపీ ప్యాకేజీ-4 కింద రూ. 379 కోట్ల అంచనా వ్యయంతో జేఎన్‌టీయూ నుంచి బయోడైవర్సిటీ వరకు 12 కిలోమీటర్ల కారిడార్‌లో చేపట్టిన అన్ని ఫ్లైఓవర్లు పూర్తి అయ్యాయి.

బెంగాల్ వలసకూలీలను అనుమతించని మమత

మండిపడ్డ కేంద్రమంత్రి పీయూష్ గోయల్

న్యూఢిల్లీ,మే21(ఆర్ఎన్ఎ): దేశవ్యాప్తంగా కరోనా మహమ్మారి విస్తరించడం, దాన్ని కట్టడి చేసేందుకు లాక్‌డౌన్ అమల్లోకి రావడం లాంటి పరిణమాల నేపథ్యంలో వివిధ రాష్ట్రాలకు చెందిన వలస కూలీలు ఎక్కడి వాళ్లు అక్కడే చిక్కుకుపోయారు. దీంతో వారిని సొంత రాష్ట్రాలకు తరలించడం కోసం కేంద్రం ప్రత్యేక శ్రామిక్ రైళ్లను ఏర్పాటు చేసింది. ఈ రైళ్ల ద్వారా ఇతర రాష్ట్రాల్లో చిక్కుకుపోయిన వలస కూలీలను సొంత రాష్ట్రాలకు తరలిస్తున్నారు. అయితే, ఈ వలస కూలీలను తరలింపునకు కొన్ని రాష్ట్రాలు సహకరించడం లేదని కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ చెప్పారు. ప్రత్యేకించి మమతాబెనర్జి నేతృత్వంలోని పశ్చిమబెంగాల్‌ను ఉద్దేశించి ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. పశ్చిమబెంగాల్‌కు చెందిన దాదాపు 40 లక్షల మంది వలస కూలీలు ఇతర రాష్ట్రాల్లో చిక్కుకుని స్వరాష్ట్రానికి వెళ్లేందుకు ఎదురు చూస్తున్నారని, కానీ బెంగాల్ సర్కారు మాత్రం ఇప్పటివరకు కేవలం 27 ప్రత్యేక రైళ్లకు మాత్రమే ఆ రాష్ట్రంలో ప్రవేశించేందుకు అనుమతి ఇచ్చిందని గోయల్ ఆరోపించారు.

వలసకూలీలకు పాజిటివ్‌తో స్థానికంగా ఆందోళన

నిర్మల్‌లో ఇద్దరికి, ఖమ్మంలో ఒకిరికి పాజిటివ్

హైదరాబాద్,మే21(ఆర్ఎన్ఎ): వసలపోయిన కూలీలకు పాజిటివ్ తేలడంతో ఆందోళన నెలకొంటోంది. నిర్మల్, ఖమ్మం జిల్లాల్లో మరో ముగ్గురికి పాజిటివ్ కేసులు ఉన్నట్లు తేలింది. నిర్మల్ జిల్లాలో ఇద్దరికి కరోనా పాజిటివ్‌గా తేలింది. జిల్లాను గ్రీన్ జోన్ ప్రకటించిన తర్వాత ఇద్దరికి కరోనా పాజిటివ్‌గా నిర్ధారణ అయ్యింది. ముంబైలో పని చేస్తూ స్వస్థలాలకు వచ్చిన ఐదుగురిలో ఇద్దరికి పాజిటివ్ అని తేలింది.

నిర్మల్ పట్టణానికి చెందిన ఒకరు, భానాపూర్ మండలంలోని గోడలపంపు గ్రామానికి చెందిన మరొకరికి కరోనా సోకింది. దీంతో వెంటనే వారిని చికిత్స కోసం వైద్యులు హైదరాబాద్ గాంధీ ఆసుపత్రికి తరలించారు. ఖమ్మం జిల్లాలో మరో కరోనా పాజిటివ్ కేసు నమోదైంది. పెనుబల్లి మండలం వీఎం బంజర్ నుంచి జీవనోపాధి కోసం పూణె వెళ్లి వారం రోజుల క్రితం గ్రామానికి తిరిగొచ్చిన ఓ మహిళకు కరోనా పాజిటివ్ వచ్చినట్టు జిల్లా వైద్యాధికారులు ధ్రువీకరించారు. దీంతో అటు అధికారులు, ఇటు ప్రజల్లో ఆందోళన మొదలైంది. పెనుబల్లి మండలం వీఎంబంజర్‌కు చెందిన సుమారు 220మంది జీవనోపాధి కోసం మూలికా వైద్యం చేస్తుంటారు. వారంతా మహారాష్ట్ర, గుజరాత్, బిహార్ తదితర రాష్ట్రాలకు వెళ్లారు. లాక్‌డౌన్ కారణంగా అక్కడే చిక్కుకుపోగా.. సడలింపు ఇవ్వడంతో ఇప్పుడిప్పుడే తమ స్వస్థలాలకు చేరుకుంటున్నారు. ఈనేపథ్యంలో వారిని వీఎంబంజరలోని ఉన్నత పాఠశాల, లంకపల్లి, కుప్పెనకుంట్లలోని గురుకుల పాఠశాలల్లో క్వారంటైన్ కేంద్రాల్లో ఉంచారు. అయితే పూనె వెళ్లివచ్చిన ఏడుగురిలో ఓ భార్య, భర్తను అనుమానితులుగా గుర్తించిన అధికారులు మూడురోజుల క్రితం ఖమ్మంలోని ఐసోలేషన్ వార్డుకు తరలించారు. అక్కడ పరీక్షలు నిర్వహిం చగా.. వారిలో 29సంవత్సరాల మహిళకు పాజిటివ్ వచ్చిందని నిర్ధారించారు. అయితే వీరు ఇటీవల మధిర మహదేవపురంలో కరోనా పాజిటివ్ వచ్చిన వ్యక్తితో పాటే పూనె వెళ్లివచ్చినట్టు తెలిసింది. ఆ మహిళతో కాంటాక్టు ఉన్నవారిని గుర్తించే పనిలో అధికారులు పడ్డారు. క్వారంటైన్ ఉన్నవా రికి భోజనం, నిత్యావసరాలను అందజేసిన దాతలు, వారితో పాటు ఆయా కార్యక్రవాల్లో పాల్గొన్న వారిలో ఆందోళన మొదలైంది. మరోవైపు పాజిటివ్ కేసు నమోదైన మహిళ నివాసం ఉండే ప్రాంతాన్ని అధికారులు కట్టడిలోకి తీసుకున్నారు. అలాగే క్వారంటైన్‌లో ఉన్నవారికి అధికారులు అవ గాహన కల్పించారు. కరోనా నియంత్రణలో భాగంగా జాగ్రత్తలు తీసుకోవాలని, భౌతికదూరం పాటించాలని, మాస్కులు ధరించాలని సూచించారు.

తెలంగాణ పోలీస్ శాఖలో తొలి కరోనా మరణం

హైదరాబాద్,మే21(ఆర్ఎన్ఎ): తెలంగాణ పోలీసుశాఖలో తొలి కరోనా మరణం చోటుచేసుకుంది. హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో విధులు నిర్వర్తిస్తున్న దయాకర్ రెడ్డి అనే కానిస్టేబుల్ కరోనాతో పోరాడుతూ బుధవారం రాత్రి మృతి చెందాడు. నల్గొండ జిల్లాకు చెందిన దయాకర్‌కు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. వీరు ప్రస్తుతం హైదరాబాద్‌లోనే నివాసం ఉంటున్నారు. లాక్‌డౌన్ విధుల్లో భాగంగా పాతబస్తీలోని ఓ చెక్‌పోస్ట్ వద్ద ఆయన విధులు నిర్వర్తించారు. అయితే ఆదివారం దయాకర్‌కు తీవ్రమైన జ్వరం, ఒళ్లు నొప్పులు ఉండటంతో అతన్ని బేగంపేటలోని నేచర్ క్యూర్ ఆస్పత్రికి తరలించారు. అక్కడ అతని శాంపిల్స్‌ను సేకరించి పరీక్షలకు పంపగా..

కరోనాతో కానిస్టేబుల్ మృతి

సోమవారం కరోనా సోకినట్టుగా నిర్ధారణ అయింది. దీంతో దయాకర్‌ను గాంధీ ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు. అయితే కరోనాతో పోరాడుతూ.. బుధవారం రాత్రి 10.30 గంటల ప్రాంతంలో అతను మృతిచెందారు. ఈ విషయాన్ని ఓ సీనియర్ పోలీసు అధికారి ధ్రువీకరించారు. ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా దయాకర్ కుటుంబ సభ్యులతోపాటు.. అతనితో కలిసి పనిచేసిన 16 మంది పోలీసుల శాంపిల్స్ సేకరించి పరీక్షలకు పంపించారు. అందులో నలుగురిని హోం క్వారంటైన్‌లో ఉండాల్సిందిగా సూచించినట్టుగా సమాచా రం. ఇదిలావుంటే దయాకర్ మృతిపట్ల తెలంగాణ డీజీపీ మహేందర్‌రెడ్డి సంతాపం తెలిపారు. ఆయన కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం, తెలంగాణ పోలీసులు దయాకర్ కుటుంబానికి అండగా ఉంటుందన్నారు. వారిని అన్నివిధాలుగా ఆదుకుంటామని అన్నారు.

రాష్ట్రానికి వడగాలు ప్రమాదం

అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిక

హైదరాబాద్,మే21(ఆర్ఎన్ఎ): రానున్న మూడు రోజులు రాష్ట్రంలో అత్యధిక ఉష్ణోగ్రత నమోదుతోపాటు, వడగాడ్పులు వీచే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ ప్రకటించింది. అంఫాన్ తుఫాను ప్రభావంతో వడగాడ్పులు వీస్తాయని హైదరాబాద్‌లోని వాతావరణ శాఖ అధికారి రత్న తెలిపారు. రాష్ట్రంలోని చాలా ప్రాంతాల్లో రెండ్రోజులపాటు 44 డిగ్రీల నుంచి 45 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని చెప్పారు. మే 24 తర్వాత ఉష్ణోగ్రతలు మరింత పెరుగుతయాని వెల్లడించారు. అంఫాన్ తుఫాను బంగ్లాదేశ్, పశ్చిమబెంగాల్ తీరాల మధ్య కేంద్రీకృతమై ఉన్నదని తెలిపారు. వచ్చే మూడు గంటల్లో అది బలహీనపడే అవకాశం ఉందన్నారు.

నర్సులను సన్మానించిన వార్డు కౌన్సిలర్

యాదాద్రి భువనగిరి,మే21(ఆర్ఎన్ఎ): ఒకప్పుడు ప్రభుత్వ దవాఖానలకు వెళ్లాలంటే జనం భయపడేవారు. అప్పు చేసైనా సరే చాలా మంది ప్రైవేట్ హాస్పిటల్స్ లో వైద్యం చేయించుకునేవారు. ఇప్పుడు పరిస్థితి మారింది. రాష్ట్ర ప్రభుత్వం సర్కార్ దవాఖానల్లో నకల వసతులు కల్పిస్తుండడంతో వైద్యం కోసం ప్రభుత్వ దవాఖానకు పెద్ద ఎత్తున తరలి వస్తున్నారు. తాజాగా మోత్కూర్ మున్సిపాలిటీ పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఎన్నడూ లేని విధంగా ఒక్క మే నెలలోనే 10 కాన్పులు చేశారు అక్కడి వైద్య సిబ్బంది. అందుకుగాను వారి సేవలను గుర్తించి స్టాఫ్ నర్సులు సిలవా , సుజాత, ఆయా వర్కర్లు కృష్ణవేణి, లలితను మోత్కూర్ మున్సిపాలిటీ 10 వార్డ్ కౌన్సిలర్ బొడ్డుపల్లి కళ్యాణ్ చక్రవర్తి వారిని సన్మానించారు. కార్యక్రమంలో దవాఖాన సిబ్బంది, ఫార్మాసిస్ట్ చింతల సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

భత్తీస్‌ఘడ్‌లోనూ రైతుబంధు

రాజీవ్‌గాంధీ కిసాన్ న్యాయ్ యోజన పథకంగా నామకరణం

రాయపూర్,మే21(ఆర్ఎన్ఎ): రాజీవ్‌గాంధీ కిసాన్ న్యాయ్ యోజన పథకాన్ని ఛత్తీస్‌గఢ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించింది. దివంగత మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ 29వ వర్ధంతి సందర్భంగా ఆ రాష్ట్ర సీఎం భూపేష్ బగాలే గురువారం ఈ పథకాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ తాత్కాలిక అధ్యక్షురాలు సోనియాగాంధీ, ఆ పార్టీ నాయకుడు రాహుల్‌గాంధీ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రైతుబంధు స్ఫూర్తితో ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం రైతులను ఆదుకునేందుకు ముందడుగు వేసింది. రైతులను ఆదుకునేందుకు రాజీవ్‌గాంధీ కిసాన్ న్యాయ్ యోజన పథకాన్ని తీసుకువచ్చింది. పథకం అమలులో భాగంగా మొదటిదశలో రూ. 1500 కోట్లను రైతుల ఖాతాలో నేరుగా జమచేసింది. ఈ పథకం కింద మొత్తం రూ.5,700 కోట్లు కేటాయించింది. ఈ పథకం కింద రాష్ట్రంలో మొత్తం 9 లక్షల 53 వేల 706 మంది సన్నకారు రైతులు, 5 లక్షల 60 వేల మంది చిన్నకారు రైతులు అదేవిధంగా 3 లక్షల 20 వేల 844 మంది పెద్ద రైతులకు ప్రయోజనం చేకూరనుంది.

విమాన ప్రయాణాలకు మార్గదర్శకాలు విడుదల

ఆరోగ్య సేతులో స్టేటస్ తప్పనిసరి

ఎయిర్‌పోర్టుల్లో కరోనా చెకప్ కఠినతరం

విమానాల్లో ఫుడ్ సరఫరా ఉండదు... అనుమతించరు

వందేభారత్ కింద 20వేల మంది దేవానికి తరలింపు

వివరాలు వెల్లడించిన కేంద్రమంత్రి హరిదీప్ సింగ్ పురి

న్యూఢిల్లీ,మే21(ఆర్ఎన్ఎ): ఈ నెల 25 నుంచి దేవీయ విమాన ప్రయాణాలకు అనుమతించిన కేంద్రం కొన్ని మార్గదర్శకాలను విడుదల చేసింది. వీటి ఆధారంగానే ప్రయాణికులు తమ ప్రయాణాలను చేయాల్సి ఉంటుంది. ఆరోగ్యసేతు యాప్‌లో స్టాటస్ చాలా ముఖ్యం. ఒకవేళ దాంట్లో రెడ్ స్టాటస్ చూపిస్తే, అప్పుడు విమానం ప్రయాణం ఉండదు. ఆరోగ్యసేతులో రెడ్ స్టాటస్ ఉన్నవారిని విమాన ప్రయాణానికి అనుమతించమని విమానయానశాఖ మంత్రి హరిదీప్ సింగ్ పురి తెలిపారు. 25వ తేదీ నుంచి దేశీయ విమానాలను నడపనున్న నేపథ్యంలో కొన్ని నిబంధనలు విధించినట్లు మంత్రి చెప్పారు. మూడవ వంతు సామర్థ్యంతో మెట్రో నుంచి మెట్రో నగరాలకు విమాన సర్వీసులు నడపనున్నట్లు తెలిపారు.అంటే ప్రయాణికుల శాతం 33.33 కన్నా ఎక్కువే ఉంటుంది. విమాన ప్రయాణికులు ప్రొటెక్టివ్ గియర్, ఫేస్ మాస్క్, శానిటైజర్ బాటిల్ కలిగి ఉండాలన్నారు. ఎయిర్‌లైన్స్ మీల్స్ ఏర్పాటు చేయదన్నారు. గ్యాలరీలో, విమాన సీట్లలో వాటర్ బాటిల్స్ ఉంటాయన్నారు. విమాన ఛార్జీల ధరల్లో మార్పు ఉంటుందన్నారు. కనీస ధర రూ.3500, గరిష్ట ధర 10వేలుగా నిర్ధారించారు. ఆగస్టు 24 అర్ధరాత్రి వరకు ఈ ఛార్జీలు అమలులో ఉంటాయన్నారు. కరోనా వైరస్ ఇంకా 'బలంగానే' ఉండడంతో.. విమాన ప్రయాణికులకు ఎయిర్ పోర్ట్ అథారిటీ మరిన్ని నిబంధనలను పాటించాలని సూచిస్తోంది. విమానంలో ఇక భోజన సౌకర్యం ఉండదని, అలాగే వారు తమ సొంత ఫుడ్ తెచ్చుకోవడానికి కూడా అనుమతి లేదని స్పష్టం చేసింది. ప్రతి సీటు వద్ద మంచి నీళ్ల బాటిల్స్ మాత్రం ఉంటాయని వెల్లడించింది. టర్మినల్ బిల్డింగ్‌లో ఎక్కడా న్యూస్ పేపర్లు గానీ, మ్యాగజైన్లు గానీ ఉండరాదని, వెబ్-చెక్‌ను మాత్రమే అనుమతిస్తామని వివరించారు. ఒక ప్రయాణికునికి ఒక చెక్ మాత్రమే అనుమతి ఉంటుంది. బ్యాగేజీ ట్యాగ్ ని ప్రింట్ చేసి లగేజీకి ఎటాచ్ చేయవలసి ఉంటుంది. ప్రయాణానికి గంట ముందు బ్యాగ్‌ను డ్రాప్ చేయాల్సి ఉంటుంది. ప్యాసింజర్ల బూట్లు, పాదరక్షలను డిస్ ఇన్ఫెక్ట్ చేయడానికి అనువుగా టర్మినల్ బిల్డింగ్ ఎంట్రెన్స్‌లో మ్యాట్స్ లేదా కార్పెట్లను సోడియం హైపోక్లోరైట్ ద్రావణంతో తడిపి ఉంచనున్నారు. ప్యాసింజర్లు భౌతిక దూరాన్ని పాటించేందుకు..ఖాళీగా ఉన్న సీట్లను మార్కర్స్ లేదా టేప్స్‌తో అతికించవలసి ఉంటుంది. రద్దీని నివారించేందుకు ప్రత్యామ్నాయ చెక్-ఇన్ కౌంటర్లను వినియోగించుకోవాలి. ఎయిర్ పోర్ట్ స్టాఫ్ కి కిట్లు, హ్యాండ్ శానిటైజర్లు తప్పనిసరి. అనారోగ్యంతో ఉన్నవారు, గర్భిణులు సాధ్యమైనంత వరకు విమాన ప్రయాణాలు చేయకపోవడమే మంచిది. రద్దీ నివారణకు టర్మినల్ ఎంట్రీ గేట్లన్నీ తెరచి ఉంచనున్నారు. ఇదిలావుంటే విమానయాన శాఖ మంత్రి హరిదీప్ సింగ్ పురి ఇవాళ ఢిల్లీలో మీడియాతో మాట్లాడారు. విదేశాల్లో చిక్కుకున్న వారిని ఇండియాకు తీసుకుని

రైతు బావుంటేనే కదా దేశం బావుండేది..

నేటినిజం
శుక్రవారం 22-5-2020

ఇటీవల కాలంలో కరోనా కారణంగా మార్కెట్లో కొన్ని నిత్యావసరాల వస్తువులు దొరకక పోవడం, దొరికినా అందులో క్వాలిటీ లేకపోవడం మనం ఎదురు చూసాం. సర్దుకున్నాం. సమయం ఉన్నప్పుడే అందుబాటులో దొరికిన దాన్ని అందుకుని జీవించడం అలవాటు చేసుకున్నాం. లాక్‌డౌర్ కాస్తంత సడలించిన తర్వాత కూడా ఏ వస్తువు మార్కెట్లో దొరకడం లేదు. కొరత ఉంది అంటే అది కల్తీది రావడం గ్యారంటీ. ఇప్పుడు మనం తినేది ప్రతిదీ కల్తీనే అవుతోంది. ఎందుకంటే మన అవసరాలకు దగ్గ విధంగా ఉత్పత్తి జరగడం లేదు. కనుక ముఖ్యంగా ఆహార వస్తువుల విషయంలో ఇది కనపడుతుంది. ఎప్పుడైతే కొరత ఉందో అప్పుడు కల్తీదందా ప్రారంభమైనట్లే. కష్టపడకుండా పెట్టుబడి లేకుండా డబ్బు సంపాదించాలనే ఆలోచనతో కొందరు ప్రజల జీవితాలతో ఆడు కుంటారు. వారికి డబ్బు సంపాదన ప్రామాణికం తప్ప ప్రజల ఆరోగ్యం ముఖ్యంకాదు. అలాగే కొందరు పెద్ద పెద్ద వ్యాపారస్తులు కూడా డబ్బుకు కక్కుర్తిపడి లాభాలు రావా లని అడ్డదారులు తొక్కుతారు, అక్రమాలకూ పాల్పడతారు. కొన్ని వస్తువులు డబ్బు పెట్టిన ఒక్కొక్కసారి దొరకకపోవ చ్చు. ఎందుకంటే అవసరాలు ఎక్కువగా లభ్యత తక్కువ ఉంటుంది. దీనిని ఆసరా చేసుకొని కల్తీ దందా చేసేవాళ్లు దొరికిందే అవకాశంగా రెచ్చిపోతారు. అసలే దొరకడం లేదు పైగా రూపాయి తక్కువకు దొరుకుతుంది అంటే అమాయక ప్రజలు కొంటారని వారికి తెలుసు ఇలా యధేచ్ఛగా తమ సామ్రాజ్యాన్ని విస్తరించుకుంటారు. మన దేశంలో ప్రతిదీ కల్తీనే అంటూ ఇటీవల సోషల్ మీడియాలో వాట్స్‌ఆప్‌లలో వస్తున్న వీడియోలు చూస్తుంటే అర్థం అవుతుంది.

దానికి తోడు అప్పుడప్పుడు టాక్స్‌ఫోర్స్ చేసే దాడులలో బయటపడుతున్న నిజాలు చూస్తుంటే భయం వేస్తుంది. ఇప్పటికయినా ప్రభుత్వాలు గమనించాలి. వ్యవసాయ కదేలయితే, పశుసంపద తగ్గితే వాణిజ్యపంటలు పెరిగితే, కల్తీ ఎలాపుట్టుకొచ్చిందో ? కాకుంటే జనాభాకు తగ్గట్టుగా ఆహార ఉత్పత్తులను ఉత్పత్తి చేయకపోతే ధరలు పెరగడమేకాకుండా కల్తీ కూడా పెరుగుతుంది.

అందుకే సమగ్ర వ్యవసాయ విధానం రూపొందించి దానిని ఆచరణలోపెట్టాలి. వ్యవసాయాన్ని లాభసాటి చేయాలి. ప్రజలకు అవసరమైన ఆహారఉత్పత్తులు ఉత్పత్తి అయ్యేలా చర్యలు చేపట్టాలి. అప్పుడు అటు రైతు లాభపడతాడు. రైతు లాభ పడాలంటే ఒకటే మార్గం రైతుకు, కొనుగోలు దారునికి మధ్యవర్తి ఉండకూడదు. దళారుల పేరుతో ఎవరూ ఉండకూడదు.

అప్పుడే ఇటు కొనుగోలుదారుడికి కూడా కల్తీలేని ఆహార ఉత్పత్తులు సరసమైన ధరకు దొరికి ప్రయోజనం జరుగుతుంది. కరోనా ప్రభావంతో అందరూ పల్లెబాట పడుతున్నారు. నగరాల కన్నా గ్రామాలే సురక్షితం అన్న భావం కలుగుతుంది. అందుకే గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయాలి. వ్యవసాయానికి ప్రాధాన్యత ఇవ్వాలి. రైతు బావుంటేనే కదా దేశం బావుండేది..

పరుగులు తీస్తున్న బంగారం ధరలు

పెళ్ళిల్లకు పసిడి కొనుగోళ్లు అనుమానమే

న్యూఢిల్లీ,మే21(ఆర్ఎన్ఎ): పసిడి ధరకు పగ్గాలే లేకుండా పరుగులు పెడుతోంది.. నానాటికీ పెరుగుతూ.. ఆకాశాన్ని తాకుతోంది. లాక్‌డౌన్ ముగింపుతో దగ్గర పడుతున్న వేళ కొందరు అప్పుడే పెళ్లిళ్లకు ప్లాన్ చేస్తున్నారు. రద్దయిన పెళ్లిళలను ముగించాలని మరికొందరు చూస్తున్నారు. అమెరికా-చైనాల మధ్య నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులు, అమెరికా ఆర్థిక వ్యవస్థ మందగమనం ఇవన్నీ పసిడి ధరను పెంచేశాయి. దీనికి తోడు కరోనా వైరస్ వ్యాప్తి కారణంగా అన్ని ఆర్థిక వ్యవస్థలపై తీవ్ర ప్రభావం పడింది. ప్రస్తుత పరిస్థితుల్లో మదుపరులు బంగారంలో మాత్రమే పెట్టుబడులు పెట్టేందుకు మొగ్గు చూపుతున్నారు. దీంతో పసిడి ధర కొండెక్కి కూర్చొంటోంది. సోమవారం నాటి బులియన్ ట్రేడింగ్‌లో 10 గ్రాముల స్వచ్ఛమైన పసిడి రూ.47,865కు చేరింది. ఇక వెండి కూడా అదే దారిలో పయనిస్తోంది. కిలో వెండి 3శాతం పెరిగి రూ.48,208 వద్ద ట్రేడ్ అవుతోంది. అంతర్జాతీయంగానూ పసిడి ధరలు భగ్గుమంటున్నాయి. సోమవారం ఏకంగా 1శాతం పెరిగిన బంగారం ధర ఔన్సు 17 వందల 60 డాలర్లకు పెరిగింది. 2012, అక్టోబరు 12 తర్వాత ఇదే అత్యధిక పెరుగుదల. ప్రపంచంలోని రెండు అతిపెద్ద ఆర్థిక వ్యవస్థలు అమెరికా, చైనా మధ్య ఘర్షణ వాతావరణానికి తోడు.. కరోనా మహమ్మారి కేసులు పెరుగుతుండటం, అమెరికా, జపాన్ దేశాల బలహీన ఎకనమిక్ డేటా తదితరాలు సురక్షిత పెట్టుబడిగా భావించే బంగారం వైపు ఇన్వెస్టర్లు చూసేందుకు కారణంగా విశ్లేషిస్తున్నారు.

జార్ఖండ్‌లో ఇంటికే మద్యం సరఫరా

9నగరాల్లో మద్యం కోసం ఒప్పందం

రాంచి,మే21(ఆర్ఎన్ఎ): మందుబాబులకు జార్ఖండ్ ప్రభుత్వం శుభవార్త అందించింది. ఇక మీదట ఆన్‌లైన్ ద్వారా ఇంటికే మద్యం హోం డెలివరీ చేయనున్నట్లు ప్రకటించింది. రాష్ట్రంలోని రాంచీ, జంషెడ్‌పూర్, బొకారో లాంటి 9 పట్టణాల్లో లిక్కర్‌ను ఇంటికే డెలివరీ చేసేందుకు స్విగ్గీ, జోమాటలతో ఒప్పందం కుదుర్చుకుంది. సుమారు 15 జిల్లా కేంద్రాల్లో ఆ÷-లనైన్ టోకెన్ విధానం ద్వారా షాపుల్లోనూ లిక్కర్‌ను కొనుగోలు చేసే సౌకర్యం ఉందన్న జార్ఖండ్ ప్రభుత్వం.. మద్యం దుకాణాల వద్ద క్యూలైన్లను తగ్గించేందుకు ఆన్‌లైన్ డెలివరీకి అనుమతి ఇచ్చినట్లు తెలిపింది. కరోనా నేపథ్యంలో మద్యం షాపుల వద్ద సామాజిక దూరం పాటించడం, మాస్క్ ధరించడం వంటి నిబంధనలు తప్పనిసరి అని.. అలాగే డెలివరీ బాయ్స్ కూడా తమ వెంట ఎలప్పుడూ హ్యాండ్ శానిటైజర్ ఉంచుకోవడమే కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం సూచించింది. కాగా, లాక్ డౌన్ 4.0లో భాగంగా ఆ రాష్ట్రంలో ప్రభుత్వం కొన్ని మినహాయింపులు ఇచ్చింది. ఇందులో భాగంగానే అన్ని మద్యం షాపులు ఓపెన్ చేసుకునేందుకు జార్ఖండ్ సర్కార్ అనుమతులు గ్లుంజూరు చేసింది.

తమిళనాడులోనూ ఎండల తీవ్రత

బయటకు రావాలంటే అల్లాడుతున్న జనం

చెన్నై,మే21(ఆర్ఎన్ఎ): తమిళనాడులో ఇప్పుడు కరోనాతో పాటు ఎండవేడిమితో కూడా పోరాడాల్సి వస్తోంది. అక్కడ ఎండల తీవ్రతకు జనం భయపడిపోతున్నారు. రోజురోజుకు నమోదు అవుతున్న ఉష్ణోగ్రతలు ప్రజలను ఆందోళనకు గురి చ ఏస్తున్నాయి. ఇప్పటికే అక్కడ 42 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు అవుతోంది. ఎండవేడిని తట్టుకోలేక జనం ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. చిన్నారులు, వృద్ధులు బయటకు వెళ్లాలంటే ఇబ్బందిగా మారింది. ఎండలు పెరగడంతో చాలా వరకు జనం ఇళ్లకే పరిమితం అవుతున్నారు. దీంతో రోడ్లన్ని ఖాళీగా కనిపిస్తున్నాయి. ఓ వైపు కరోనా.. మరో వైపు ఎండల కారణంగా ఇంట్లో ఉండేందుకే జనం మొగ్గు చూపుతున్నారు. లాక్‌డౌన్ సడలింపులతో ప్రభుత్వం ఊరటనిచ్చినా ఎండ వేడిమి మాత్రం జనాలను బయటకు రానీయడం లేదు. గతంతో పోల్చితే ఈ ఏడాది ఉక్కపోత ఎక్కువగా ఉందని స్థానికులు చెబుతున్నారు.

బస్తీ దవఖానాలతో పేదలకు మేలు: మేయర్

హైదరాబాద్,మే21(ఆర్ఎన్ఎ): జనాభాకు తగ్గట్టు బస్తీ దవాఖానాలు ఏర్పాటు చేసినట్లు జీహెచ్ఎంసీ మేయర్ బొంతు రామ్మోహన్ తెలిపారు. మేయర్ మీడియాతో మాట్లాడుతూ..ప్రాథమిక టెస్టులు చేసే విధంగా బస్తీ దవాఖానాలు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. 500 బస్తీ దవాఖానాలు ఏర్పాటు చేయాలన్నది సీఎం కేసీఆర్ ఆలోచన. ఎల్లుండి మంత్రి కేటీఆర్ చేతుల మీదుగా 45 బస్తీ దవాఖానాలు ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. ఇప్పటికే నోడల్ ఆఫీసర్లను నియమించినట్లు పేర్కొన్నారు.

నగరంలో 40900 డబుల్ బెడ్‌రూం ఇండ్లు సిద్ధంగా ఉన్నవి. మిగితా 41వేల డబుల్‌బెడ్‌రూం ఇండ్లను జులై నాటికి అందిస్తామన్నారు. పూర్తి పారదర్శకతతో లబ్దిదారుల ఎంపిక ఉంటుందని మేయర్ బొంతు రామ్మోహన్ తెలిపారు.

ఎన్నారైల సహకారంతో నిత్యావసరాలు పంపిణీ

నల్లగొండ,మే21(ఆర్ఎన్ఎ): టీఆర్ఎస్ ఎన్ఆర్ఐ జర్మనీ సభ్యుల సహకారంతో నల్లగొండ పట్టణంలో మూడవ విడతగా నిరుపేదలకు నిత్యావసర వస్తువులను పంపిణీ చేశారు. స్థానిక ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్ యామ కవిత, టీఆర్ఎస్ పార్టీ సభ్యుడు యామ దయాకర్ సహకారంతో పారిశుద్ధ్య కార్మికులకు, అర్హులైన నిరుపేదలు దాదాపు 102 కుటుంబాలకు పది రకాల వస్తువులను పంపిణీ చేశారు. ప్రవాసుల సాయంపై స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా టీఆర్ఎస్ ఎన్ఆర్ఐ జర్మనీ సభ్యులు స్పందిస్తూ.. నిత్యం తమ వెన్నంటి ఉంటూ ప్రోత్సహిస్తున్న మహేష్ బిగాల, జిల్లా మంత్రి జగదీష్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

రాజీవ్‌కు కాంగ్రెస్ శ్రేణుల నివాళి

ఎల్బీనగర్ పరిధిలో పేద కార్మికులకు ఆర్థిక సాయం

హైదరాబాద్,మే21(ఆర్ఎన్ఎ): భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 29వ వర్ధంతిని పురస్కరించుకుని దేశవ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా నివాళు లర్పించాయి. ఎల్బీ నగర్ నియోజకవర్గ పరిధిలోని యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు పన్యాల జైపాల్ రెడ్డి ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమానికి జిల్లా, పట్టణ కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు హాజరయ్యారు. రాజీవ్ సేవలను ఈ సందర్భంగా నేతలు గుర్తు చేసుకున్నారు. పట్టణ పేదలకు న్యాయ్ పథకాన్ని అమలు చేయాలని జైపాల్ రెడ్డి డిమాండ్ చేశారు. జాతీయ యువజన కాంగ్రెస్, రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఆదేశాల మేరకు తమవంతు బాధ్యతగా 29 మంది వలస కార్మికులకు 'ఏక్ దిన్ న్యాయ్' కార్యక్రమం కింద రూ. 200 చొప్పున అందించామని జైపాల్ రెడ్డి తెలిపారు. దేశవ్యాప్తంగా పట్టణ ప్రాంత పేదలకు ఆరు నెలల పాటు న్యాయ్ పథకాన్ని అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రంగారెడ్డి కాంగ్రెస్ ప్రెసిడెంట్ చల్లా నర్సింహారెడ్డి, టీపీసీసీ సెక్రటరీ జక్కిడి ప్రభాకర్ రెడ్డి, సీనియర్ నాయకుడు కొప్పుల నర్సింహారెడ్డి తదితరులు హాజరయ్యారు.

కేంద్రంతో సఖ్యంగా ఉన్నా సున్నాయే !

హైదరాబాద్,మే21(ఆర్ఎన్ఎ):శిశు పాలిడికి శిక్షపడాలంటే వంద తప్పులవం కైనా వేచి చూడాల్సిందే అని సిఎం కెసిఆర్ ఇటీవల మీడియా సమావేశంలో అన్న మాటలు చూస్తుంటే ఆయన మరోమారు బిజెపిపై పోరాటానికి వేదిక సిద్ధం చేసుకుంటు న్నట్లు కనిపిస్తోంది. బిజెపితో సఖ్యతగా ఉన్నా లాభం లేదన్న అభిప్రాయం లో ఆయన ఉన్నట్లు కనిపిస్తోంది. దేశంలో విపక్షం గట్టిగా లేరకపోవడంతో కెసిఆర్ మరోమారు తన వాక్చాతుర్యానికి పదనుపెట్టే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. తెలంగాణలో బిజెపి నేతలు చేస్తున్న విమర్శల వరంపరంపరను పార్టీ నేతలు ధీటుగానే ఎదుర్కొంటున్నారు. ఇకపోతే 20లక్షల కోట్ల ప్యాకేజీపై సిఎం కెసిఆర్ విమర్శల దాడి మొదలు పెట్టగానే పార్టీ నేతలు కూడా వరుసగా విమర్శలు ఎక్కుపెట్టారు. మంత్రి ఎర్రబెల్లి అయితే ఓ అడుగు ముందుకు వేసి నాబొంద ప్యాకేజీ అంటూ తిట్ల దండకాన్ని అందుకున్నారు. ఎపితో పోలిస్తే తెలంగా ణలోనే బిజెపిపై ఎక్కువగా విమర్శల దాడి పెరిగింది. ఎపిలో కన్నా లక్ష్మీనారాయణ ఒక్కరే కొంచెం గట్టిగా మాట్లాడుతున్నారు. అయితే అక్కడ బిజెపి పెద్దగా బలంగా లేకపోవడం వల్ల ఎపిలో ప్రభావం కూడా తక్కువగానే ఉంటోంది. తెలంగాణలో బిజెపికి కొంత పట్టు ఉండడంతో పాటు, బిజెపికి చెందిన కిషన్ రెడ్డి కేంద్రంఓల మంత్రిగా ఉన్నారు. నలుగురు ఎంపిలు ఉన్నారు. దీంతో వీరంతా వివిధ అంవాలపై టిఆర్ఎస్‌ను అవసరమైన ప్పుడల్లా నిలదీస్తున్నారు. లాక్‌డౌన్‌తో దేశంలో ఏర్పడ్డ ఆర్థిక సంక్షోభం కారణంగా కేంద ప్రభుత్వం గొప్పగా ప్రకటించిన 20 లక్షల కోట్ల ప్యాకేజీ అంతా డొల్ల అని సిఎం కెసిఆర్ తొలుత విమర్శలు సింధించారు. ప్యాకేజీపై దాదాపు అన్ని రాష్ట్రాల్లో పెద్దగా స్పందన కానారావడం లేదు. మరోవైపు ధరలు పెంచుతూ సామాన్యులను ఇబ్బందులకు గురి చేస్తున్నారన్న విమర్శలు ఉన్నాయి. లాక్‌డౌన్‌తో దెబ్బతిన్న బాధిత వర్గాల వారికి నేరుగా అందే సాయం కేంద్రపథకంలో లేదన్న భావన సామాన్యుల్లో సైతం నెలకొంది. ఏ వర్గానికి నేరుగా సాయం అందే పరిస్థితి కానరావడం లేదు. అలాగే బ్యాంకుల రుణాలపై మారిటోరియం విధించినా వడ్డీ తడిసి మోపెడు అవుతోంది. దీనిపైనా పెద్దగా స్పందన కానరావడం లేదు. మరోమారు ఇఎంఐలపై మారిటోరియం విధిస్తారని వార్తలు వస్తున్నా ఆర్‌బిఐ ఎలాంటి నిర్ణయం ప్రకటించడం లేదు. కేంద్రం ప్రకటించిన ప్యాకేజీలో గతంలో అమలవుతున్న పథకాలకు సంబంధించిన, ఇప్పటికే ఖర్చు చేసిన మొత్తాలకు సంబంధించిన లెక్కలను కూడా జమచేసి ఇరవై లక్షల కోట్లుగా చూపారు. ప్రధానంగా తెలంగాణ కోరుకున్నట్లు రుణపరిమితికి అవకాశం రాలేదు.ఇంతటి విపత్కర వేళ దేశంలో అనేక రాష్ట్రాలలో ప్రతిపక్ష పార్టీలు అధికారంలో ఉన్నా,గట్టిగా గళం వినిపించడం లేదు. అనేక ప్రాంతీయ పార్టీల ప్రభుత్వాలు ఉన్నా కేంద్రం విషయంలో పెద్దగ ఆస్పందించడం లేదు. అందుకే ప్యాకేజీపై సిఎం కెసిఆర్ విమర్శించినంత ఘాటుగా మరెక్కడి నుంచి కూడా పెద్దగా విమర్శలు రాలేదు. భారతీయ జనతా పార్టీకి ఉన్న తిరుగులేని మెజారిటీ కారణంగా రాష్ట్రప్రభుత్వాలు తగినంత జాగ్రత్త వహిస్తున్నాయన్న అనుమానాలు ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా కేంద్రప్రభుత్వంపై నేరుగా విమర్శలు చేయడానికి సాహసించడం లేదు. అలాగే ప్యాకేజీ అమలుకు కమిటీని వేసి దానిపై అధ్యయనం చేస్తున్నారు. రాష్ట్రానికి ఒనగూరే ప్రయోజనాలేంటో జల్లెడ పడుతున్నారు. తెలంగాణ సిఎం కెసిఆర్ కూడా ఇటీవలి కాలంలో కేంద్రంతో సఖ్యంగా ఉన్నట్ఉల కనిపించారు. కేంద్ర ప్రభుత్వంపై విమర్వలు వస్తే ఎదురుదాడి చేశారు. ప్రధాని ఎవరైనా ఏమైనా అంటే చిల్లరగాళ్లు అంటూ కొట్టి పారేస్తూ వచ్చారు. అనూహ్యంగా ఆయన మాట్లాడుతున్న తీరు చూస్తే కెసిఆర్ బిజెపితో కలసి పోయారన్న భావన ఏర్పడింది. అయితే ప్యాకేజీ ప్రకటన రాగానే మళ్లీ యధా విధిగా కెసిఆర్ తనస్వరం పెంచారు. బిజెపి నేతలు రాష్ట్రంలో చురుకైన ప్రతిపక్ష పాత్ర పోషించాలని ప్రయత్నించడంలో భాగంగా కొంచెం గట్టిగినే వ్యవహరిస్తున్నారు. ధాన్యం కొనుగోళ్లు, పోతిరెడ్డిపాడు విషయంలో ఎదరిస్తూనే ఉన్నారు. తెలంగాణలో బిజెపికి పెద్ద భవిష్యత్తు లేదన్న ప్రగాఢ విశ్వాసంలో ముఖ్యమంత్రి కెసిఆర్ ఉన్నారు. ఆ పార్టీతోనోవడం, లేదా కాంగ్రెస్‌తో తనకు ఎలాంటి భయం లేదన్న ధీమాలో ఉన్నారు. అందుకే వారు లఅఏవనెత్తే అంశాలను చిల్లర పార్టీలు.. చిల్లర రాజకీయాలు అంటూ కొట్టి పారేసున్నారు. అంశం ఏదైనా వారికి విమర్శించడానికి సబ్జెక్ట్ లేదన్న ధోరణిలో ఎదురుదాడి చేస్తున్నారు. పంటల కొనుగోళ్లు, పోతిరెడ్డిపాడు, నియంత్రిత పంటల విధానంలో కాంగ్రెస్ ,బిజిఎపిలను చులకన చేసి మాట్లాడుతున్నారు. ఇకపోతే కరోనా పరిస్థితి మొదలైనప్పటినుంచి కెసిఆర్ తగిన ఆర్థిక సహాయం కోసం కేంద్రాన్ని అభ్యర్థిస్తూ వచ్చారు. కేంద్రం నుంచి స్పందన లేకపోవడంతో ఆయన స్వరం కూడా క్రమంగా పెరుగుతూ వచ్చింది. కెసిఆర్ మొదటినుంచి చేస్తున్న డిమాండ్ ఎఫ్ఆర్‌బిఎమ్ పరిమితి పెంచమని. 20 లక్షల కోట్ల ప్యాకేజీ వివరాలను విడతల వారీగా ప్రకటించే క్రమంలో కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ఎఫ్ ఆర్‌బిఎమ్ పరిమితిని 3 శాతం నుంచి 5 శాతానికి పెంచుతున్నట్టు ప్రకటించారు. రుణసేకరణ పరిమితిని పెంచేందుకు షరతులు పెట్టడంపై కెసిఆర్‌కు మంటపుట్టింది. అందుకే దిక్కుమాలిన ప్యాకేజీ అంటూ విమర్శలకు దిగారు. ఎపిలో జగన్ మాత్రం అలాంటిదేమీ చేయలేదు. మరోమారు కేంద్రాన్ని సూటిగా విమర్శించడానికి ఈ రుణపరిమితి హెచ్చింపు అంశం కెసిఆర్‌కు ఆయుధంగ ఆమారింది. అందుకే ఆయన విమర్శలు మొదలు పెట్టగానే పార్టీ నేతలు కూడా అందుకున్నారు. రాష్ట్రాలు కోరుకున్న విధగా ప్రత్యేక ఆర్థిక సాయాలు లేకఎ పోవడం, 20 లక్షల కోట్ల ప్యాకేజిలో రాషట్రాలకు ఎలాంటి కేటాయింపులు లేకపోవడం వల్ల కెసిఆర్ గట్టిగానే విమర్శలు చేసారు. కేంద్రం పెత్తనం మితిమీరితే తాను సహించబోనని స్పష్టం చేశారు. విద్యుత్ బిల్లుపైనా ఇలాంటి హెచ్చరికనే చేశారు. మొత్తంగా కేంద్రంతో సఖ్యతతో ఉన్నా లాభం లేదన్న విషయం కెసిఆర్‌కు ఇప్పుడిప్పుడే అవగతమవుతోందని గుర్తించాలి.

నేపాల్ స్వరం వెనక చైనా వ్యూహం

ప్రధాని ఓలీ వ్యాఖ్యలతో విశ్లేషిస్తున్న భారత్

సరిహద్దు సమస్యలకు ద్వైపాక్షిక చర్చలే ముఖ్యమని స్పష్టీకరణ

న్యూఢిల్లీ,మే21(ఆర్ఎన్ఎ): ఇంతకాలం భారత్‌తో అత్యంత స్నేహంగా ఉంటూ..అన్నరంగాల్లో సాయం పొందుతున్న నేపాల్ మాటమార్చడం, నాలుక తిప్పడం వెనక ఏమై ఉంటుందా అన్న అనుమానాలు కలుగుతున్నాయి. ఆ దేశప్రధాని కేపీ శర్మ ఓలి చేసిన వ్యాఖ్యలు తీవ్ర సంచలనం సృష్టిస్తున్నాయి. చైనా కనుసన్నల్లో నేపాల్ నడుస్తున్నట్టుగా కనిపిస్తోంది. ఎన్నడూ లేని విధంగా వరసగా రెండు మూడు రోజులుగా భారత్‌ను లక్ష్యంగా చేసుకుని చేస్తున్న ఆరోపణలపై కేంద్రం ధీటుగా స్పందిస్తోంది.

భారత్-నేపాల్ సరిహద్దులకు సంబంధించి ఎలాంటి కృత్రిమ మార్పులను అంగీకరించబోమని భారత్ ప్రకటించింది. భారత్‌లోని లిపులేఖ్, కాలాపానీ, లింపియాధురా ప్రాంతాలు ఆ దేశ అంతర్గత భూభాగాలుగా చూపుతూ కొత్త మ్యాప్‌ను నేపాల్ మంత్రిమండలి ఆమోదించింది. ఇందుకు సంబంధించిన తీర్మానాన్ని అధికార నేపాల్ కమ్యూనిస్ట్ పార్టీ పార్లమెంట్‌లో ప్రవేశపెట్టింది. ఈ నేపథ్యంలో ఈ మూడు ప్రాంతాల విషయంలో గత పాలకుల మాదిరి తాము వెనుకంజ వేయబోమని, వాటిని దక్కించుకుని తీరతామని ప్రధాని కేపీ శర్మ ఓలి కీలక వ్యాఖ్యలు చేశారు. ఇక తాజాగా తమ దేశంలో కరోనా వ్యాప్తికి భారత్ కారణవంటూ మరోసారి వివాదానికి తెరతీశారు. ఇది చైనా ఆడిస్తున్న నాటకంగానే భారత్ భావిస్తోంది. ఈ నేపథ్యంలో నేపాల్ రూపొందించిన మ్యాప్‌కు ఎలాంటి చారిత్రాత్మకత ఆధారాలూ లేవని, కృత్రిమంగా చేపట్టిన సరిహద్దు మార్పులను అంగీకరించబోమని భారత విదేశాంగశాఖ తేల్చి చెప్పింది. సరిహద్దు సమస్యను ద్వైపాక్షిక చర్చల ద్వారా పరిష్కరించుకోవాలనే భావనకు విరుద్ధంగా నేపాల్ చర్యలు ఉన్నాయని విదేశాంగశాఖ అధికార ప్రతినిధి అనురాగ్ శ్రీవాస్తవ స్పష్టం చేశారు. టిబెట్‌లోని మానస సరోవర్ పుణ్యక్షేత్రాన్ని చేరుకునేందుకు వీలుగా భారత ప్రభుత్వం నిర్మించిన లిపులేఖ్ మార్గంపై నేపాల్ విమర్శలు చేయడంతో ఇరు దేశాల మధ్య వివాదం ఏర్పడింది. ముఖ్యంగా ఈనెల 11న రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఉత్తరాఖండ్ మీదుగా లిపులేఖ్ వరకూ మానస సరోవర్ యాత్రకెళ్లేవారి సౌకర్యార్థం నిర్మించిన రహదారిని ప్రారంభించాక నేపాల్‌లో అసహనం కట్టలు తెంచుకుంది. లిపులేఖ్ సమీపంలోనే చైనా సరిహద్దు కూడా వుంటుంది. కనుక కొత్తగా నిర్మించిన ఈ రహదారి వ్యూహాత్మకంగా కూడా మన దేశానికి కీలకమైనది. అందుకే నేపాల్ పేచీ వెనక 'ఎవరో' వున్నారని జనరల్ నరవానె అన్నారు. ఈ రహదారి వల్ల నేపాల్‌కొచ్చే ఇబ్బంది మాటెలావున్నా యుద్ధ సమయాల్లో మన సైన్యాన్ని సులభంగా తరలించడానికి ఉపయోగపడుతుంది గనుక చైనాకు మాత్రం సమస్యాత్మకం కానుంది. లిపులేఖ్, కాలాపానీ, లింపియధుర ప్రాంతాల కోసం భారత్, నేపాల్‌ల మధ్య నెలకొన్న వివాదం రోజురోజుకూ ముదురుతోంది. ఈ మూడు ప్రాంతాలను తమకు అప్పగించాలని భారత్‌ను డిమాండ్ చేస్తూ.. అందుకు సంబంధించిన తీర్మానాన్ని నేపాల్ అధికార కమ్యూనిస్ట్ పార్టీ పార్లమెంట్‌లో ప్రవేశపెట్టింది. ఇకనైనా ఇలాంటి అన్యాయ పూరితమైన పటాలు విడుదల చేయడం ఆపేయాలని నేపాల్ ప్రభుత్వానికి భారత్ విజ్ఞప్తి చేసింది. భారత సార్వభౌమత్వాన్ని, ప్రాదేశిక సమగ్రతను గౌరవించాలని కోరుతున్నాం. నేపాలీ అధినాయకత్వం సానుకూల వాతావరణంలో ద్వైపాక్షిక చర్చల ద్వారా సరిహద్దు వివాదాలను పరిష్కరించుకునేందుకు సహకరిస్తుందని ఆశిస్తున్నామని పేర్కొన్నారు.

కరోనా కోరల నుంచి బయలపడ్డ జిల్లా

తేరుకుంటున్న తరుణంలో కట్టుదిట్టమైన నిఘా

ఆదిలాబాద్,మే21(ఆర్ఎన్ఎ): కరోనా వైరస్ నుంచి ఆదిలాబాద్ జిల్లా కోలుకుంటోంది. అధికార యంత్రాంగం తీసుకున్న చర్యల కారణంగా కొత్తగా కేసులు లేకుండా పోతోంది. దీంతో అటు అధికారులు, ఇటు నేతలు ఊపిరి పీల్చుకుంటున్నారు. ఇతర ప్రాంతాల నుంచి జిల్లాకు వచ్చిన వారు హోం క్వారంటైన్‌లోనే ఉండాల్సిందేనని, అలా అయినతే అనుమతిస్తున్నామని ఆదిలాబాద్ ఆర్డీవో సూర్యనారాయణ స్పష్టం చేశారు. అలాగే వారు బయట తిరుగకూడదన్నారు. ఒక వేళ తిరిగితే ప్రభుత్వ క్వారంటైన్‌కు తరలించాల్సి ఉంటుందన్నారు. జిల్లా నుంచి ఇతర రాష్ట్రాలకు వెళ్లిన వారు ఇటీవల తిరిగి వచ్చారు. కొందరు జిల్లా మీదుగా ఇతర ప్రాంతాలకు వెళ్లారు. వారందరికీ పరీక్షలుచేసామని అన్నారు. లాక్‌డౌన్ నిబంధనలు సడలించడంతో పాటు బస్సులు కూడా తిరగడంతో జిల్లా ప్రజలు మాస్కులు ధరిస్తూ ఇళ్ల నుంచి ఇప్పుడిప్పుడే బయటకు వస్తున్నారు. గత నెలలో ఢిల్లీలోని మర్కజ్‌కు వెళ్లిన వచ్చిన వారిలో పది మందికి పాజిటివ్ రాగా సెకండరీ కాంటాక్టు ద్వారా మరో 11మందికి సోకింది. మొత్తం 21మంది వ్యక్తులకు పాజిటివ్‌గా నిర్ధారణ కావడంతో అధికారులు వారిని హైదరాబాద్‌లోని గాంధీ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందిన అనంతరం ఒక్కొక్కరు కొలుకుని మొత్తం 21మంది డిశ్చార్జీ అయి ఇంటికి వచ్చారు. ఇప్పుడు జిల్లాలో ఒక్క పాజిటివ్ కేసు లేదు. లాక్‌డౌన్‌తో చిక్కుకుపోయిన వలస కార్మికులు వారి సొంతూళ్లకు వెళ్లేందుకు కేంద్ర ప్రభుత్వం పక్షం రోజుల క్రితం అనుమతించిన విషయం తెలిసిందే. జిల్లాలోని వలస కూలీలు ఆయా ప్రాంతాలకు వెళ్లడం, ఇతర ప్రాంతాల్లోని మన వారు జిల్లాకు రావడం, ఇతర ప్రాంతాలకు మన ఆదిలాబాద్ జిల్లా మీదుగా వెళ్లడం జరుగుతోంది. ఇప్పుడిప్పుడే కరోనా ఫ్రీ జిల్లాగా కుదుటపడడంతో మన జిల్లాకు వచ్చిన వ్యక్తులపై అధికారులు దృష్టి సారించారు.

లాక్‌డౌన్‌కు ముందు జిల్లాకు చెందిన వ్యక్తులు ఆయా పనుల నిమిత్తం ఇతర రాష్ట్రాలకు వెళ్లారు. లాక్‌డౌన్ అమలు కావడంతో దాదాపు నెల రోజులకుపైగా అక్కడే గడిపారు. ఆ తర్వాత సొంతూళ్లకు వెళ్లేందుకు కేంద్రం అనుమతించిన నేపథ్యంలో రాకపోకలు సాగుతున్నాయి. జిల్లా నుంచి బీహార్, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, రాజస్థాన్ లాంటి రాష్ట్రాలకు వెళ్లగా అక్కడి నుంచి సైతం జిల్లాకు తిరిగి వస్తున్నారు. ఇందులో భాగంగా జిల్లాకు వచ్చిన వారిని, జిల్లా నుంచి ఇతర ప్రాంతాలకు వెళ్లే వారిని సరిహద్దు వద్ద థర్మల్ స్క్రీనింగ్ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది. జిల్లా అధికారులు రాష్ట్ర సరిహద్దు పెన్‌గంగా వద్ద చెక్‌పోస్ట్ ఏర్పాటు చేసి వచ్చిపోయే వారిని స్క్రీనింగ్ చేస్తున్నారు. జిల్లా నుంచి వెళ్లే వారికి పాసులు జారీ చేయడంతో పాటు ఇక్కడకు వచ్చిన వారికి స్టాంపింగ్ వేశారు. ఇందులో జిల్లాకు చెందిన వారు ఉండడంతో వారిని హోం క్వారంటైన్‌కు తరలించారు. ప్రస్తుతం కరోనా ఫ్రీ జిల్లాగా మారడంతో ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన వ్యక్తులు ఎవరూ బయట తిరగకుండా ప్రత్యేక అధికారులతో నిఘా పెట్ట

రెడ్‌జోన్లలో కొనసాగనున్న ఆంక్షలు

ఆయా జిల్లాల్లో రెడ్‌జోన్లను ప్రకటించిన ప్రభుత్వం

అమరావతి,మే21(ఆర్ఎన్ఎ): ఏపిలో లాక్ డౌన్ 4 అమలు జరుగుతున్నది. మే 31వతేదీ వరకు లాక్ డౌన్ అమలులో ఉండబోతున్నది. అయితే, ఈ లాక్ డౌన్ లో అనేక వాటికి మినహాయింపులు ఇచ్చారు. జనసమూహాలు ఉండే ప్రాంతాలు, రద్దీ ఎక్కువగా ఉండే వాటిని తప్పించి మిగతా వాటిని ఓపెన్ చేయబోతున్నారు. ఇక ఆంధ్రప్రదేశ్ లోని 13 జిల్లాల్లో అక్కడ ఉన్న కరోనా కేసులను అనుసరించి రేజ్ జోన్‌లను ఏరియాలను ఏర్పాటు చేశారు. ఇందులో ఆయా జిల్లాలల్లో రెడ్‌జోన్ ప్రాంతాలను ప్రకటించారు.

పశ్చిమగోదావరి : గోపాలపురం, పోలవరం, టి. నరసాపురం, కొవ్వూరు, చాగల్లు, నిడదవోలు, తాడేపల్లిగూడెం, ఉండ్రాజవరం, పెనుగొండ, భీమడోలు, ఏలూరు, ఆకివీడు, ఉండి, భీమవరం, నరసాపురం.

తూర్పు గోదావరి : సామర్లకోట, పెద్దాపురం, కొత్తపేట, రాజమండ్రి అర్బన్, పిఠాపురం, శంఖవరం.

విశాఖపట్నం: పెదగంట్యాడ, నర్సీపట్నం, కసింకోట, పెందుర్తి, విశాఖపట్నం అర్బన్, పద్మనాభం.

విజయనగరం: బొందపల్లె, పూసపాటిరేగ, కొమరాడ, బలిజిపేట.

గుంటూరు: మాచర్ల, దాచేపల్లి, అచ్చంపేట, నరసరావుపేట, గుంటూరు టౌన్,తాడేపల్లి, మంగళగిరి.

కృష్ణాజిల్లా: జగ్గయ్యపేట, విజయవాడ రూరల్, విజయవాడ అర్బన్, పెనమలూరు, మచిలీపట్టణం, నూజివీడు, ముసునూరు.

కర్నూలు జిల్లా: ఆదోని, చిప్పగిరి, ఆస్పరి, తుగ్గలి, ఆత్మకూరు, కోడుమూరు, ఆత్మకూరు, నందికొట్కూరు, పాణ్యం, బనగానపల్లి, నంద్యాల, గడివేముల, చాగలమర్రి, పాములపాడు.

కడపజిల్లా: మైదుకూరు, పొద్దుటూరు, యర్రగుంట్ల, కడప టౌన్, బద్వేల్, పులివెందుల, కమలాపురం,

నెల్లూరు జిల్లా: నెల్లూరు టౌన్, నాయుడు పేట, వాకాడు, సూళ్లూరు పేట, తడ.

ప్రకాశం జిల్లా: కారంచేడు, చీరాల, ఒంగోలు టౌన్, గుడ్లూరు.

అనంతపురం: హిందూపూర్, కళ్యాణదుర్గం, అనంతపురం టౌన్.

చిత్తూరు: శ్రీకాళహస్తి, తిరుపతి అర్బన్, రేణిగుంట, వరదాయపాలెం, సత్యవేడు, నాగలాపురం, నగరి, పుత్తూరు, వెంకటగిరి కోటలు ఉన్నాయి. అయితే పట్టణ ప్రాంతాల్లో దుకాణాలు, వ్యాపార సంస్థల నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం మార్గదర్శకాలను జారీ చేసింది. మే 31 వరకు ప్రకటించిన నాలుగో విడత లాక్‌డౌన్‌లో జిల్లా కలెక్టర్లు కంటైన్‌మెంట్ జోన్లుగా ప్రకటించిన ప్రాంతాల్లో మినహా ఇతర పట్టణాల్లో ఎంపిక చేసిన దుకాణాలు, వ్యాపార సంస్థలు తెరిచేందుకు అనుమతిచ్చి ంది. లెట్టర్లు, ఎస్పీలు, మున్సిపల్ కమిషనర్లు తమ పరిధి లో పరిస్థితిని సమీక్షించి దుకాణాలు తెరిచే ందుకు కార్యాచరణ చేపట్టాలని పేర్కొంది. వాటిని పురపాలక, వాణిజ్య పన్నులు, ఎక్సైజ్, పరిశ్రమలు, మార్కెటింగ్, మత్స్య, రవాణా శాఖలు పాటించాలని చెప్పింది. పట్టణ ప్రాంతాల్లో అనుమతించిన దుకా ణాలను ఉదయం 7 గంటల నుంచి రాత్రి 7 గంటల వరకు తెరవొచ్చు. మందుల దుకాణాలకు మరింత సమయం అనువతిస్తారు. దుకాణాల వద్ద భౌతిక దూరం తప్పనిసరిగా పాటించాలి. ఆ బాధ్యత దుకాణ యజమానులదే. అందుకోసం దుకా ణాల లోపల, బయట వృత్తాకార మార్కి ంగులు వేయాలి. దుకాణాల లోపల గరిష్టం గా ఐదు మందికి మించి అనుమతి లేదు. అక్కడ పనిచేసే వారు, కొనుగోల ఎదారులు కచ్చితంగా మాస్కులు ధరించాలి. దుకా ణాలను రోజు తెరిచే ముందు ప్రవేశ ద్వా ాలు, బయటకు వేళ్లే ద్వారాలు, పార్కింగ్ ప్రదేశాలు, లిఫ్టులలో శానిటేషన్ చేయాలి. తలుపుల హ్యాండిళ్లు, రైలింగులు, లిఫ్ట్ బటన్లు మొదలైనవి ఎర్ర రంగుతో మార్కింగ్ చేసి తరచూ శానిటేషన్ చేయాలి. దుకాణాల్లో పనిచేసే సిబ్బంది అందరూ తమ మొబైల్ ఫోన్లలో ఆరోగ్యసేతు యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలి. వృద్ధులు, చిన్న పిల్లల ను వీలైనంతవరకూ దుకాణాల్లోకి అనువతించకూడదు. ఉన్నంత వరకు దుకాణాల్లోకి ప్రవేశించేందుకు, బయటకు వచ్చేందుకు ద్వారా లు వేర్వేరుగా ఉండాలి. ఎక్కువ బిల్లి ంగ్ కౌంటర్లు ఏర్పాటు చేయాలి. వీలైనంతవ రకు నగదురహిత లావాదేవీల కే ప్రాధాన్యమివ్వాలి.

ఎపిలో రోడ్డెక్కిన ఆర్టీసీ బస్సులు

పుల రూట్లకు బయలుదేరిన ప్రగతి రథచక్రాలు

అమరావతి,మే21(ఆర్ఎన్ఎ): ఏపీలో ఆర్టీసీ బస్సులు రోడ్లమీదకు వచ్చాయి. 13 జిల్లాల పరిధిలో 436 రూట్లలో 1683 బస్సులు ప్రారంభం అయ్యాయి. రెండు నెలల తరువాత ప్రయాణికులతో ఆర్టీసీ బస్ స్టాండ్ లు కళకళలాడుతున్నాయి. బస్ స్టాండ్‌లో మాస్క్‌లు లేని ప్రయాణికులను హెచ్చరిస్తున్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ అలాంటివారికి ప్రయాణ అవకాశం ఉండదని, వెంటనే మాస్కులు ధరించాలని ఆర్టీసీ ఉద్యోగులు కోరుతున్నారు. టికెట్ కౌంటర్ల వద్ద భౌతిక దూరం ఉండేలా ఏర్పాట్లు చేశారు. డ్రైవర్లు, ఇతర సిబ్బందిని పరీక్షలు చేసిన తరువాతే విధుల్లోకి అనుమతిస్తున్నారు. బస్‌స్టాండ్ లకు చేరుకుంటున్న ప్రయాణికులు తమ ఊళ్ళకు వెళ్లేందుకు బస్సులు ఎక్కడ వున్నాయో తెలుసుకుంటున్నారు. విజయవాడ నుండి విశాఖకు బయల్దేరింది మొదటి సూపర్ లగ్జరి బస్సు. దూరప్రాంతలకు మొదటి ప్రాధాన్యత ఇచ్చిన ఆర్టీసీ అధికారులు విశాఖ, రాజమండ్రి, కాకినాడలకు బస్సు సర్వీసులు నడుపుతున్నారు. ఆన్ లైన్ రిజర్వేషన్ టికెట్ ఉంటేనే బస్ స్టాండ్ లోకి ప్రయాణికుల అనుమతి వుంటుంది. గతంలోలాగా బస్సుల్లో టికెట్లు జారీచేయడం ఉండదని ఆర్టీసీ ప్రకటించిన సంగతి తెలిసిందే. ఇటు అనంతపురం జిల్లాలో ఉదయం నుంచి రోడ్డెక్కాయి ఆర్టీసీ బస్సులు. జిల్లా వ్యాప్తంగా 111 బస్సులు.. వివిధ మార్గాల్లో పయనం సాగిస్తు న్నాయి. కర్నూలు కడప తో పాటు జిల్లాలోని అన్ని ప్రధాన పట్టణాలకు ఆర్టీసీ బస్సులు నడుపుతోంది. టికెట్లు కేవలం ఆన్ లైన్ లోనూ లేదా బస్ స్టాండ్ లో తీసుకునే అవకాశం వుండడంతో కౌంటర్లలో జనం ఎక్కువగా కనిపిస్తున్నారు. రెండు నెలల తర్వాత రోడ్డుపై కనిపిస్తున్న బస్సులతో జనం సంతోషం వ్యక్తం చేస్తున్నారు. కండక్టర్ లేకుండా ఆర్టీసీ బస్సులు నడుస్తున్నాయి . ఇటు సీట్లలోనూ దూరం పాటిస్తున్నారు.

స్టాండింగ్ ప్రయాణాలకు ఆర్టీసీ అనుమతివ్వడం లేదు. దీంతో వచ్చిన బస్సుల్లో తక్కువ మందే ప్రయాణించే అవకాశం ఉండడంతో కొన్ని రూట్లలో బస్సులు కిక్కిరిసిపోతున్నాయి. లాక్ డౌన్ కారణంగా ఆర్టీసీకి 1200 కోట్ల రూపాయల వరకూ నష్టం జరిగింది. ఆన్ లైన్ రిజర్వేషన్ ద్వారా నగదు రహిత విధానంలో టిక్కెట్లు జారీ చేస్తున్నామని ఎండీ మాదిరెడ్డి ప్రతాప్ చెప్పారు. నెమ్మదిగా ఆర్థిక వృద్ధి పెంచే దిశగానే బస్సు సర్వీసులు నడుస్తాయన్నారు. ఎండాకాలాన్ని దృష్టిలో పెట్టుకుని కొన్ని ఏపీ బస్సులు నడుపుతామని ఎవరి దుప్పట్లు వారే తెచ్చుకోవాలన్నారు.

తెలుగు రాష్ట్రాల్లో రారెత్తిస్తున్న ఎండలు

లాక్‌డౌన్‌తో ఇన్నాళ్లు తెలియని ఎండవేడిమి
బయటకు వెళితే దంచికొడుతున్న సూరీడు
22నుంచి 25 వరకు తీవ్రంగా ఉంటాయన్న ఐఎండి

విశాఖపట్టణం,మే21(ఆర్ఎన్ఎ): తుపాను తీరం దాటిన సందర్భంలో రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు బాగా పెరిగాయి. తుపాను వల్ల సంభవించిన ఈదురు గాలులు గాలిలోని తేమ శాతాన్ని పట్టుకుని వెళ్లిపోవడం వల్ల నేరుగా సూర్య కిరణాలు భూమిని తాకి, ఉష్ణోగ్రతలు పెరిగినట్లు విశాఖ వాతావరణ కేంద్రం డైరెక్టరు వి.విజయభాస్కర్ తెలిపారు. ఇంకా వేడి పెరిగే అవకాశాలున్నాయని పేర్కొన్నారు. భూమి నుంచి పశ్చిమ దిశగా గాలులు ఈ తుపాను వల్ల వీయడంతో గాలిలో తేమ శాతం లేకుండా పోయిందని తెలిపారు. దీంతోపాటు నర్సాపురం, మచిలీపట్నం, బాపట్లలో అత్యధిక ఉష్ణోగ్రత నమోదవుతోంది. రాష్ట్రంలో గరిష్ట ఉష్ణోగ్రతలు పరిశీలిస్తే .. నర్సాపురం, మచిలీపట్నం, బాపట్ల 43 డిగ్రీల సెల్సియస్ చొప్పున, కాకినాడ 42, ఒంగోలు, కావలి 41 చొప్పున, తుని, నెల్లూరు 40 చొప్పున, విశాఖ 39, కళింగపట్నం 36 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఇకపోతే ఎపితో పాటు తెలంగాణలోనూ ఎండలు మండుతున్నాయి. ఆదిలాబాద్, నిజామాబాద్, నల్లగొండ, వరగంల్ ఉమ్మడి జిల్లాల్లో ఎండలు రారెత్తిస్తున్నాయి. ప్రజలు బయటకు రావాలంటేనే బెంబేలెతుతున్నారు. గుంటూరు జిల్లాలోని రెంటచింతల నిప్పుల కొలిమిని తలపిస్తున్నది. ఇక్కడ మూడు రోజులుగా 45 నుంచి 46 డిగ్రీల గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. బుధవారం గరిష్ట ఉష్ణోగ్రత ఏకంగా 47.2 డిగ్రీలు, కనిష్ట ఉష్ణోగ్రత 30.8 డిగ్రీలుగా నమోదైంది. గతంలో ఇక్కడ అత్యధికంగా 48 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైన రికార్డు ఉంది. బుధవారం రాష్ట్రంలో పలుచోట్ల 42-43 డిగ్రీల గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యాయని ఐఎండీ అమరావతి డైరెక్టర్ స్టెల్లా తెలిపారు. గుంటూరు జిల్లా జంగమేశ్వరపురంలో 44, విజయవాడలో 43.5, మచిలీపట్నంలో 43.2 డిగ్రీల గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యాయని చెప్పారు.మరోవైపు రోహిణి కార్తెకు ఎండలు మండనున్నాయి. రాష్ట్రంలో ఈ నెల 22 నుంచి 24వ తేదీ వరకూ అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదవుతాయని భారత వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. వడగాడ్పుల ముప్పు పొంచి ఉందని తెలిపింది. రాయలసీమతోపాటు కోస్తాంధ్రలోనూ ఎండలు భగ్గుమంటాయని చ్చరించింది. ఈ ఏడాది ఐఎండీ ఇలాంటి వడగాడ్పు హెచ్చరికలు జారీ చేయడం ఇదే ప్రథమం. ఈనెల 25వ తేదీ ఉదయం రోహిణి కార్తె ప్రవేశించనుంది. దీనికి ముందస్తు సంకేతంగా ఈనెల 22 నుంచి ఎండలు భగ్గుమనడంతోపాటు వడగాడ్పులు కూడా వీస్తాయని వాతావరణ నిపుణులు తెలిపారు. ఐఎండీ కూడా ఇవే హెచ్చరికలు జారీ చేసింది. శుక్ర, శని, ఆది వారాల్లో యానాంతోపాటు ఉత్తరాంధ్ర, దక్షిణ కోస్తా, రాయలసీమల్లో కొన్నిచోట్ల గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతాయి. అక్కడక్కడా వడగాడ్పులు కూడా వీచే ప్రమాదం ఉంది. అందువల్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఐఎండీ పేర్కొంది. రోహిణి కార్తె సమాపించినందున ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచిస్తున్నారు. వృద్ధులు, పిల్లలు మరింత అప్రమత్తంగా ఉండాలి. వేడివల్ల డీహైడ్రేషన్ బారినపడే ప్రమాదం ఎక్కువ.

నీళ్లు, మజ్జిగ, కొబ్బరి నీరు లాంటివి ఎక్కువగా తీసుకోవాలన్నారు. ఎండ వేళ వీలైనంత వరకూ బయటకు వెళ్లకపోవడం ఉత్తమం. తప్పనిసరి పరిస్థితుల్లో వెళ్లాల్సి వస్తే తల, మొహంపై నేరుగా సూర్యకిరణాలు పడకుండా టోపీ లేదా తలపాగా ధరించాలన్నారు. లాక్‌డౌన్ కొనసాగుతున్నందున ఇంటిపట్టునే ఉంటే మంచిదని సూచిస్తున్నారు

రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా కరీంనగర్‌లో రాజీవ్ విగ్రహం వద్ద నివాళి అర్పించిన పిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ పొన్నం ప్రభాకర్ తదితరులు

రాజీవ్ కొడుకునయినందుకు గర్విస్తున్నా

ట్విట్టర్ ద్వారా నివాళి అర్పించిన రాహుల్

న్యూఢిల్లీ,మే21(ఆర్ఎన్ఎ): నిజమైన దేశభక్తుడికి కుమారుడిగా జన్మించినందుకు గర్విస్తున్నానని కాంగ్రెస్ ఎంపి రాహుల్ గాంధీ అన్నారు. తన తండ్రి, మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 29వ వర్ధంతి సందర్భంగా రాహుల్ ఆయనకు నివాళులర్పించారు. ఈ మేరకు రాహుల్ ట్విటర్‌లో ఓ పోస్ట్ చేశారు. 'నిజమైన దేశభక్తుడు, ఉదారవాది, పరోపకారి అయిన తండ్రికి కొడుకు అయినందుకు గర్విస్తున్నాను. ప్రధాన మంత్రిగా రాజీవ్ దేశాన్ని ప్రగతి పథంలోకి నడిపించారు. తన దూరదృష్టితో దేశాన్ని శక్తివంతం చేయడానికి అనేక చర్యలు చేపట్టారు. ఈ రోజు ఆయన వర్ధంతి సందర్భంగా.. అప్యాయతతో, కృతజ్ఞతతో ఆయనకు నమస్కరిస్తున్నాను' అని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ కూడా ట్విటర్ వేదికగా రాజీవ్ గాంధీకి నివాళులర్పించింది. రాజీవ్‌కు సంబంధించిన ఓ చిన్న వీడియో పోస్ట్ చేసింది. 'యువ భారతం నాడీ తెలిసి వ్యక్తి. మనల్ని ఉజ్వలైన భవిష్యత్తు వైపు నడిపించిన వ్యక్తి. యువత, వృద్ధుల అవసరాలను అర్థం చేసుకున్న వ్యక్తి.. అంతేకాకుండా అందరిచేత ప్రేమించబడ్డ వ్యక్తి' అని పేర్కొంది. మరోవైపు రాజీవ్ వర్ధంతిని పురస్కరించుకుని దేశవ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణులు ఆయనకు నివాళులర్పిస్తున్నాయి.

హోంగార్డు కుటుంబాన్ని అంతమొందించే కుట్ర

మహిళలతో విష ప్రయోగం చేయించిన వ్యక్తి
సకాలంలో గుర్తించి వ్యక్తిని అరెస్ట్ చేసిన పోలీసులు

న్యూఢిల్లీ,మే21(ఆర్ఎన్ఎ): కరోనా టెస్టుకు యాంటీ డ్రగ్ అంటూ విషం ఇచ్చి ఓ కుటుంబాన్ని చంపించే ప్రయత్నం చేశాడో వ్యక్తి. అయితే అతన ఇప్రయత్నం బెడిసి కొట్టి పట్టుబడ్డాడు. ఢిల్లీకి చెందిన ప్రదీప్ తన భార్యతో కలిసి నివసిస్తున్నాడు. ప్రదీప్ భార్యకు హోంగార్డయిన ఒక ఫ్రెండ్ ఉన్నాడు. ఆమెకు హోంగార్డుతో వివాహేతర సంబంధం ఉందని ప్రదీప్ అనుమానించేవాడు. దాంతో హోంగార్డు కుటుంబాన్ని అంతమొందిం చాలని నిర్ణయించుకున్నాడు. అందుకోసం ఇద్దరు మహిళలను కిరాయికి మాట్లాడుకున్నాడు. వారిని ఆరోగ్య కార్యకర్తలుగా హోంగార్డు ఇంటికి పంపించి.. అతని కుటుంబాన్ని చంపించాలని ప్రదీప్ పథకం వేశాడు.

చాలా చోట్ల ఆరోగ్య కార్యకర్తలు ఇంటింటికి తిరిగి కరోనా లక్షణాలు ఉన్నాయోమో గుర్తిస్తున్నారు. దాన్ని ప్రదీప్ తనకు అనుకూలంగా మార్చుకున్నాడు. తాను కిరాయికి మాట్లాడుకున్న ఇద్దరు మహిళలకు విషం నింపిన బాటిల్ ను ఇచ్చి అలీపూర్ లోని హోంగార్డు ఇంటికి పంపించాడు. ఆ మహిళలు ఆరోగ్య కార్యకర్తలుగా హోంగార్డు ఇంటికి వెళ్లి.. ఇంట్లో వారికి యాంటీ కరోనా మందు అను చెప్పి ఆ విషాన్ని వారితో తాగించారు. కాసేపటికి హోంగార్డు కుటుంబమంతా అనారోగ్యానికి గురయ్యారు. వారి పక్కింటివాళ్లు ఇది గమనించి ఆ కుటుంబాన్ని ఆస్పత్రికి తరలించారు. హోంగార్డు కుటుంబంపై విషప్రయోగం జరిగిందని వైద్యులు ధృవీకరించారు. రంగంలోకి దిగిన పోలీసులు.. హోంగార్డు ఇంటి ప్రాంతంలో సీసీ టీవీ ఫుటేజీ పరిశీలించి ఇద్దరు మహిళలను అదుపులోకి తీసుకున్నారు. వారిని పోలీసులు తమదైన శైలిలో విచారించగా.. హోంగార్డు కుటుంబాన్ని చంపడానికి.. ప్రదీప్ తమతో బేరం మాట్లాడుకున్నాడని చెప్పారు. కేసు నమోదు చేసిన పోలీసులు.. ప్రదీప్ ను అరెస్టు చేశారు. హత్యాయత్నంపై దర్యాప్తు జరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు. ప్రస్తుతం హోంగార్డు కుటుంబం ఆస్పత్రిలో కోలుకుంటుంది.

వ్యవసాయంలో అమెరికా, చైనాలను మించాలి

వనరులు ఉన్నా ముందుకు సాగాలేకపోతున్నాం
నియంత్రిత పంటలతో మార్పునకు శ్రీకారం
గత ఆరేళ్లుగా వ్యవసాయ మార్పులకు కెసిఆర్ శ్రీకారం
సమగ్ర వ్యవసాయ విధానంపై సమావేశంలో నిరంజన్

హైదరాబాద్,మే21(ఆర్ఎన్ఎ): మానవ వనరులు, సాగు భూమి పుష్కలంగా ఉన్న మనం అమెరికా, చైనాలను అధిగమించలేకపోతున్నామని వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. ఇష్టం వచ్చినట్లుగా మూసపద్దతిలో పంటల సాగు వల్లనే ఈ దుస్థితి నెలకొందన్నారు. రాజేంద్రనగర్ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో సమగ్ర వ్యవసాయ విధానంపై జిల్లాల రైతుబంధు సమితి అధ్యక్షులు, వ్యవసాయ అధికారులు, వ్యవసాయ ఉన్నతాధికారులు, శాస్త్రవేతలతో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రి మాట్లాడుతూ... వ్యవసాయంలో చారిత్రక మార్పునకు ముఖ్యమంత్రి కేసీఆర్ శ్రీకారం చుట్టారని పేర్కొన్నారు. ఆర్థిక నిపుణులు ఎందుకు వ్యవసాయరంగంపై పెట్టే పెట్టుబడులను చిన్నమాపు చూస్తున్నారో అర్థం కాదన్నారు. 52 శాతం రైతులు అప్పుల్లో ఉంటారన్నది నిపుణుల నివేదిక సారాంశమని, వారు అప్పుల ఊబి నుంచి బయటకు రావాలనే సీఎం కేసీఆర్ వ్యవసాయరంగంలో విప్లవాత్మక పథకాలు ప్రవేశపెట్టారని చెప్పారు. మొగులు వైపు తెలంగాణ రైతు ఎదురు చూడొద్దని, సమయం వచ్చిందంటే అరక కట్టాలన్నారు. వ్యవసాయ ఉత్పాదనలలో చైనా, అమెరికాలను మనం అధిగమించాలన్నారు. అమెరికాలో వ్యవసాయం చేసేవారు 30 శాతం నుంచి 3 శాతానికి పడిపోయినా వారు అగ్రస్థానంలోనే ఉన్నారన్నారు. మన దేశంలో 60 శాతం జనాభా వ్యవసాయం, వ్యవసాయ అనుబంధ రంగాల మీదే ఆధారపడిందని ఆయన వ్యాఖ్యానించారు. అందుకే సీఎం కేసీఆర్ 6 ఏళ్లుగా వ్యవసాయానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. కావునా రైతుబంధు సమితి అధ్యక్షులు, శాస్త్రవేత్తలు నూతన వ్యవసాయ విధానంపై క్షేత్రస్థాయి అభిప్రాయాలను, అనుభవాలను పంచుకోవాలని మంత్రి పిలుపునిచ్చారు. కాగా క్షేత్రస్థాయిలో రైతుల అభిప్రాయాలు ఎంతో ముఖ్యమని మన ఆహార అవసరాలకు అవసరమైన పంటలు పండిస్తున్నారన్నారు. కానీ ప్రపంచానికి అవసరమైన, ఆదాయాన్ని ఇచ్చే పంటలను మనం పండించాల్సి ఉందని పేర్కొన్నారు. తెలంగాణ ఏర్పడే నాటికి రైతాంగానిది దిక్కుతోచని పరిస్థితి.. అందుకే అధికారంలోకి వచ్చిన వెంటనే సీఎం కేసీఆర్ రైతు సానుకూల నిర్ణయాలు తీసుకున్నారని తెలిపారు. అంబలి కేంద్రాలతో ఆకలి తీర్చుకున్న తెలంగాణ ఆరేళ్లలో అన్నపూర్ణగా మారిందన్నారు. కుదేలైన సేద్యాన్ని కుదుటపరిచి దీని మీద బతకగలం అన్న విశ్వాసాన్ని కేసీఆర్ రైతులకు కలిగించారని పేర్కొన్నారు. 42 శాతం జీడీపీ వ్యవసాయరంగం నుండే వస్తుందని, అర్థికవేత్తలు 14.5 శాతం అంటారు కానీ వ్యవసాయ అనుబంధరంగాలు కలిపితే 42 శాతం ఉంటుందని చెప్పారు. ఇక గోదావరి, కృష్ణ నదుల వల్ల రైతులు ఇబ్బందులు పడొద్దనే కేసీఆర్ ప్రాజెక్టుల నిర్మాణం ప్రతిష్టాత్మకంగా చేపట్టారన్నారు. రైతులు మార్చి చివరి నాటికి యాసంగి పరికోతలు పూర్తయ్యేలా సాగుచేస్తే అకాల వర్షాల మూలంగా నష్టపోయే పరిస్థితి తప్పుతుందని సూచించారు. తెలంగాణ ఆహార సెజ్‌లను ఏర్పాటుకు కేసీఆర్ నిర్ణయించారు.. త్వరలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు భారీ ఎత్తున వస్తాయని తెలిపారు. దీనికి సంబంధించిన విధాన నిర్ణయం కేసీఆర్ త్వరలో ప్రకటిస్తారని వెల్లడించారు. మార్కెట్లో ధర లేదని అమ్మితే లగేజీ ఛార్జీలు రావని కూరగాయల గంపలను రైతులు బస్సులోనే వదిలేసి పోయిన ఎన్నో సంఘటనలు ఉద్యమంలో తాము ప్రత్యక్షంగా చూశామన్నారు. సన్నబియ్యం పండించి అందరికి అందించే రైతన్న దొడ్డు బియ్యం తినే దుస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితి నుంచి రైతు బయటకు రావాలనే కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ జెండాపట్టి రాష్ట్రాన్ని సాధించామన్నారు. ఇప్పుడు రైతుల కోసం పని చేస్తున్నామని, ఇంతకుమించిన అదృష్టం ఏముంటుందని ఈ దేశం ఏర్పడినప్పటి నుండి వ్యవసాయ రంగంలో హరిత, శ్వేత, నీలి,పసుపు తదితర రకాల విప్లవాలు వచ్చాయని ఆయన వ్యాఖ్యానించారు. మనం మరో విప్లవం దిశగా ముందుకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందని, అదే నియంత్రిత సమగ్ర వ్యవసాయమన్నారు. కాగా ఈ సమావేశంలో రైతుబంధు సమితి అధ్యక్షులు పల్లా రాజేశ్వర్ రెడ్డి, వ్యవసాయ శాఖ ముఖ్య కార్యదర్శి జనార్దన్ రెడ్డి, వీసీ ప్రవీణ్ రావు, విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

స్వీయ నియంత్రణతోనే కరోనా కట్టడి

లాక్‌డౌన్ నిబంధనలు నిరంతరంగా పాటించాలి
ప్రభుత్వ చర్యలతో చాలా వరకు కట్టడి చేసాం
గాంధీ హాస్పిటల్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ శివ ప్రసాద్

హైదరాబాద్,మే20(ఆర్ఎన్ఎ): స్వీయ నియంత్రణతోనే కరోనాను కట్టడి చేయగలమని గాంధీ హాస్పిటల్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ శివ ప్రసాద్ అన్నారు. వ్యక్తిగత శుభ్రత, మాస్క్‌ధరించడం, భౌతిక దూరం పాటించడంతో వ్యాధి సోకకుండా చూసుకోవచ్చని తెలిపారు. లాక్‌డౌన్ సడలించిన నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వ్యాపారస్తులు కూడా శానిటైజేషన్ చేస్తూ భౌతిక దూరం పాటించాలని చెప్పారు. బుధవారం సమాచార పౌరసంబంధాల శాఖ కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో పలువురు వైద్య నిపుణులు పాల్గొని మాట్లాడారు. ఈసందర్భంగా డాక్టర్ శివప్రసాద్ మాట్లాడుతూ రెండు నెలల నుంచి ప్రపంచ వ్యాప్తంగా భయపెడుతున్న కరోనాను ప్రభుత్వం తీసుకున్న చర్యలతో చాలా వరకు కట్టడి చేయగలిగామని అన్నారు. ప్రభుత్వం తీసుకున్న చర్యల వల్ల గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు ప్రజల్లో శుభ్రత పట్ల చాలా అవగాహన వచ్చిందన్నారు. ప్రజల్లో ఒక ధైర్యం వచ్చిందన్నారు. పాజిటివ్ కరోనా కేసులను గాంధీ ఆసుపత్రిలో ఉంచి మెరుగైన వైద్యం అందించడం జరుగుతోందన్నారు డ్రైఫ్రూట్స్‌తో కూడిన బలవర్ధకమైన ఆహారాన్ని అందించి రోగుల్లో రోగనిరోదకశక్తిని పెంచడం జరుగుతుందన్నారు. 14 రోజుల పాటు ఆసుపత్రిలో ఉండాలంటే భయపడే వారికి సైకాలజిస్టుల ద్వారా కౌన్సెలింగ్ ఇప్పించి వారికి ధైర్యం చెప్పించడం జరుగుతోందన్నారు. ప్రజలు కరోనాతో సహజీవనం చేసే క్రమంలో నిబద్ధతతో జాగ్రత్తలు పాటించాలన్నారు. స్వల్ప లక్షణాలు ఉన్నవారు ఇంట్లోనే ఉంటూ సరైన విశ్రాంతి తీసుకోవాలన్నారు. కోవిడ్ పాజిటివ్ వ్యక్తి ఇంట్లో ఉంటే వారిని చూసుకునే సంరక్షకుడు కూడా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అపోలో హాస్పిటల్ పల్మనాలజిస్టు డాక్టర్ చైతన్య మాట్లాడుతూ లాక్‌డౌన్ సడలించారని అసవసరంగా బయటకు వెళ్లవద్దన్నారు. ముఖ్యంగా చిన్నపిల్లలు వయోవృద్ధులు వీలైనంత వరకు ఇంట్లోనే ఉండాలని విజ్ఞప్తిచేశారు. బయటి నుంచి తెచ్చిన వస్తువులను రెండు రోజుల పాటు ఎండలో ఉంచాలని, కూరగాయలు అయితే ఉప్పునీళ్లలోకడిగి వాడుకోవాలని తెలిపారు. కరోనా నుంచి కాపాడుకునే బాధ్యత ప్రజల చేతుల్లోనే ఉందన్నారు. వీలైనంత వరకు డాక్టర్లను కలవాలంటే వీవియో లేదా టెలికాన్ఫరెన్స్ ద్వారా కన్సల్ట్ కావాలన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ డైరెక్టర్ నాగయ్య కాంబ్లే, జాయింట్ డైరెక్టర్ జగన్, అసిస్టెంట్‌డైరెక్టర్ యామిని తదితరులు పాల్గొన్నారు.

గుర్రాల నుంచి కరోనాకు యాంటీబాడీస్ ఉత్పత్తి

సెంట్రల్ యూనివర్సిటీ వీసీ అప్పారావు

హైదరాబాద్,మే21(ఆర్ఎన్ఎ): ప్రపంచాన్ని గడగడలాడిస్తున్న కరోనా మహమ్మారికి అడ్డుకట్ట వేయడానికి హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీ పరిశోధకులు వినూత్న ప్రయోగానికి శ్రీకారం చుట్టారు. కరోనా నిర్మూలన చికిత్సలో భాగంగా.. వ్యాక్సిన్ కనుగొనేందుకు యాంటీ బాడీ వ్యవస్థలతో కూడిన ఇమ్యునో థెరపీని అభివృద్ధిచేసే యోచనలో ఉన్నట్లు హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ వీసీ అప్పారావు తెలిపారు. 'వ్యాక్సిన్ సిద్ధం కావడానికి ఆరు నెలలు సమయం పడుతుంది. ప్లాస్మా అనేది కొంతమందికి మాత్రమే అది కూడా ఒకే రక్త గ్రూప్ ఉన్నవారికే పనిచేస్తుంది. గుర్రాల నుంచి సేకరించిన యాంటీ బాడీస్ సమర్థవంతంగా పని చేయటంతో పాటు రోగులపై దుష్ప్రభావాలు చూపవన్నారు. కావున ఎక్కువ మొత్తంలో గుర్రం నుంచి రక్తం తీసుకొని అందులో ఉన్న యాంటీ బాడీస్‌తో వ్యాక్సిన్ తయారీ జరుగుతుందని వీసీ అప్పారావు పేర్కొన్నారు.

బోర్డు పరీక్షలకు కేంద్రహోంశాఖ అనుమతులు

-కరోనా నేపథ్యంలో నిబంధనలు పాటించాలని ఆదేశాలు

న్యూఢిల్లీ,మే21(ఆర్ఎన్ఎ): ఇటీవల పలు రాష్ట్రాలు సీబీఎస్ఈ పెండింగ్ పరీక్షల నిర్వహణకు సన్నద్ధం అవుతున్నాయి. ఈ నేపథ్యంలో నిలిచిపోయిన సీబీఎస్ఈ, ఐసీఎస్ఈ, రాష్ట్రాల బోర్డు ఎగ్జామ్స్ నిర్వహణకు కేంద్ర హోంశాఖ అనుమతి ఇచ్చింది. 10, 12

లాక్‌డౌన్ నుంచి చిత్రపరిశ్రమను ఆదుకుంటాం

సినిమా పోస్ట్ ప్రొడక్షన్ సమస్యలపై నటుడు చిరంజీవి నివాసంలో మంత్రి తలసాని శ్రీనివాసయాదవ్‌తో సమావేశమైన సినీ ప్రముఖులు చిరంజీవి, నాగార్జున తదితరులు

పోస్ట్ ప్రొడోన్ పనులకు అభ్యంతరం లేదు
సినిమాహాళ్లు, షూటింగ్‌లపై సిఎం కెసిఆర్‌తో చర్చిస్తా
చిరంజీవి నివాసంలో మంత్రి తలసానితో సినీ ప్రముఖుల భేటీ

హైదరాబాద్,మే21(ఆర్ఎన్ఎ): కరోనా నియంత్రణ కోసం అమలుచేస్తున్న లాక్‌డౌన్‌తో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న తెలుగు చలన చిత్ర పరిశ్రమ సమస్యలను ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని పశుసంవర్థక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ సినీ ప్రముఖులకు హామీ ఇచ్చారు. అయితే పోస్ట్ ప్రొడక్షన్ పనులు చేసుకునేందుకు అభ్యంతరం లేదన్నారు. మిగతా వ ఇషయాలు సిఎంతో చర్చిస్తానని అన్నారు. గురువారం జూబ్లీహిల్స్‌లోని మెగాస్టార్ చిరంజీవి నివాసంలో చలన చిత్ర పరిశ్రమకు చెందిన ప్రముఖులతో నిర్వహించిన సమావేశంలో మంత్రి మాట్లాడారు. పరిశ్రమలోని 14వేల మంది కార్మికులకు తన సొంత నిధులతో నిత్యావసర సరుకులను అందజేస్తామని మంత్రి ఈపందర్భంగా ప్రకటించారు. ఈ సమావేశంలో పలువురు నిర్మాతలు, దర్శకులు మాట్లాడుతూ లాక్‌డౌన్ కారణంగా సినిమా షూటింగ్‌లు నిలిచిపోయి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఈ పరిశ్రమపై ఆధారపడి జీవనం సాగిస్తున్న లక్షలాది మంది ఉపాధి లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. అందరి సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని షూటింగ్‌లను నిలిపి వేశామని అన్నారు. ఈ రంగం పై ఆధారపడి జీవిస్తున్న పరిశ్రమలోని 14వేల మందికి కరోనా క్రైసిస్‌చారిటీ ద్వారా నిత్యావసర వస్తువులను పంపిణీ చేయడం జరిగిందన్నారు. పరిశ్రమలోని అన్నివర్గాల వారు ఎదుర్కొంటున్న సమస్యలను దృష్టిలో ఉంచుకుని సినిమా ప్రొడక్షన్, పోస్ట్ ప్రొడక్షన్ నిర్వహించుకురనేందుకు సినిమా థియేటర్‌లను తెరిచేందుకు ప్రభుత్వం అనుమతించాలని కోరారు. లాక్‌డౌన్ సమయంలో షూటింగలలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకుంటామో వివరిస్తూ అవుట్‌డోర్, ఇండోర్ షూటింగ్‌లకు సంబంధించి మాక్‌వీడియోను ప్రభుత్వానికి సమర్పిస్తామని మంత్రి తలసానికి వారు వివరించారు. దీనికి స్పందించిన మంత్రి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం తెలుగుచలన చ్రితపరిశ్రమ పట్ల ఎప్పుడూ సానుకూల ధోరణితో ఉంటుందని చెప్పారు. దేశంలోనే హైదరాబాద్ నగరం చిత్రరంగానికి హబ్‌గా నిలిచిందన్నారు. పోస్ట్ ప్రొడెక్షన్ చేసుకునేందుకు అనుమతించే విధంగా సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీచేశామని అన్నారు. తప్పనిసరిగా ప్రభుత్వ ఆదేశాల ప్రకారం మాస్కులను ధరించాలని, శానిటైజర్ ఉపయోగించాలని, భౌతిక దూరం పాటించేలా జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. మాక్ షూటింగ్ నిర్వహణకు అవసరమైన సహకారం అందిస్తామని మంత్రి తలసాని వెల్లడించారు. షూటింగ్‌ల నిర్వహణకు, థియేటర్‌లను తెరిచేందుకు ముఖ్యమంత్రితో చర్చించి ఒక నిర్ణయం తీసుకుంటామని మంత్రి తెలిపారు. ఈ సమావేశంలో నటులు చిరంజీవి, నాగార్జున అక్కినేని, నిర్మాతలు అల్లు అరవింద్, సి.కళ్యాణ్, దిల్ రాజు, శ్యాం ప్రసాద్‌రెడ్డి, జెమిని కిరణ్, దర్శకులు వివి వినాయక్, త్రివిక్రమ్ శ్రీనివాస్, కొరటాల శివ, ఎన్.శంకర్, ఎఫ్‌డిసి మాజీ ఛైర్మన్ రామ్మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు. లాక్‌డౌన్ వలన గత రెండు నెలలుగా సినిమా షూటింగ్స్‌కి బ్రేక్ పడ్డ సంగతి తెలిసిందే. అయితే ఇప్పుడిప్పుడే లాక్‌డౌన్ సడలింపులు ఇస్తున్న నేపథ్యంలో సినీ పరిశ్రమకి సంబంధించిన భవిష్యత్ ప్రణాళిక గురించి వీరంతా చర్చించారు. మంత్రి తలసానితో జరిగిన సమీక్షలో రానున్న రోజులలో షూటింగ్ ఎలా నిర్వహించాలి., ఇప్పటికే విడుదల కావలసిన సినిమాలు ఎప్పుడు విడుదల చేయాలి, ఫారెన్‌లో షూటింగ్‌లు నిర్వహించాలని ముందుగానే అనుకున్న దర్శక నిర్మాతలు ఎలాంటి ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలి అనే దానిపై చిరు మాట్లాడారు. నాగార్జున, రాజమౌళి వంటి ప్రముఖులు కూడా తమ అభిప్రాయాలని వ్యక్తం చేయగా, ఈ విషయాలపై సీఎంతో చర్చించి త్వరలో పూర్తి విషయాలని వెల్లడిస్తాం అని తలసాని పేర్కొన్నారు.

కర్నాటకలో మరో 116 కొత్త కరోనా కేసులు

బెంగళూరు,మే21(ఆర్ఎన్ఎ): కర్ణాటకలో కరోనా వైరస్ విజృంభిస్తున్నది. రాష్ట్రంలో కొత్తగా 116 పాజిటివ్ కేసులు నమోదయ్యాయి. దీంతో రాష్ట్రంలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 1578కి చేరింది. ఇప్పటివరకు 570 మంది కోలుకుని డిశ్చార్జి కాగా, 966 యాక్టివ్ కేసులు ఉన్నాయి. ఈ వైరస్ బారిన పడిన 41 మంది బాధితులు మరణించారు. గత 24 గంటల్లో కొత్తగా 14 మంది కోలుకున్నారు. దేశంలో ఇప్పటివరకు నమోదైన కరోనా కేసుల సంఖ్య 1,12,359కి చేరుకోగా, 3435 మంది బాధితులు మరణించారు. దేశవ్యాప్తంగా గత 24 గంటల్లో 5609 కరోనా పాజిటివ్ కేసులు నమోదవగా, 132 మంది మృతిచెందారు.

హామీలు తుంగలో తొక్కడం కెసిఆర్‌కు అలవాటే: వివేక్

పెద్దపల్లి,మే21(ఆర్ఎన్ఎ): అబద్ధాలు చెప్పడం, ఇచ్చిన హామీలను విస్మరించడం సీఎం కేసీఆర్‌కు ఫ్యాషన్‌గా మారిందని మాజీ ఎంపీ గడ్డం వివేక్ విమర్శించారు. కెసిఆర్ ఇచ్చిన మాట మీద నిలవలేడన్నారు. కమీషన్ల కోసం ప్రాజెక్టుల దందాను కొనసాగిస్తున్నారని ఆరోపించారు. తన స్వార్థ ప్రయోజనాల కోసం ప్రాజెక్టుల రీ డిజైన్ చేస్తూ రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టివేస్తున్నారని మండిపడ్డారు. పోతిరెడ్డిపాడు వ్యవహారంలో ప్రతిపక్షాలను కేసీఆర్ నిందించడం విడ్డూరంగా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న 12 కిలోల బియ్యంలో 10 కిలోలు కేంద్ర ప్రభుత్వమే పంపిణీ చేస్తోందని తెలిపారు. రైతుల ధాన్యం కొనుగోలు కూడా కేంద్రమే బరిస్తోందని గుర్తుచేశారు. రైతు బంధును నిలిపివేసే కుట్రలో భాగంగానే పంటలపై సీఎం కేసీఆర్ ఆంక్షలను విధిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతల పట్ల వారి సమస్యల పట్ల నిజంగా చిత్తశుద్ధి ఉంటే రూ. లక్ష వరకు రుణమాఫీని ఒకే దఫాలో అమలు పరచాలని డిమాండ్ చేశారు.

ఇంటి వద్దనే ఈదుల్ ఫితర్ నమాజ్ చేసుకోండి- రామతీర్థపు మాధవి రాజు

వేములవాడ, మే 21 (నేటినిజంప్రతినిధి):ప్రసుత్త లాక్ డౌన్ నేపథ్యంలో అనుమతి లేనందున ముస్లిం సోదరులు ఇంటి వద్దనే ఈదుల్ ఫితర్ నమాజ్ చేసుకోవాలని వేములవాడ మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి రాజు సూచించారు గురువారం పట్టణంలోని ఈద్గాను మత పెద్దలతో కలిసి పరిశీలించారు ఈ సందర్భంగా చైర్పర్సన్ మాట్లాడుతూ

రంజాన్ మాసాన్ని పుర స్కరించుకొని పట్టణంలోని మూడు ఖబరస్తాన్ లో పారిశుద్ధ్య పనులు, శానిటేషన్ చేస్తామని మున్సిపల్ చైర్ పర్సన్ రామతిర్థపు మాధవి రాజు చెప్పారు. అలాగే ఈద్గా, సుభాష్ నగర్ గాంధీనగర్ కబ్రిస్తాన్ ,లోని సమాధుల వద్ద ఉన్న చెత్త చేదరలను తొలగిస్తామని చెప్పారు .

మసీదు కమిటీ సభ్యులు వలు సమస్యలపై చైర్ పర్సన్ కు వినతిపత్రం అందించారు .

ఈ కార్యక్రమంలో వైస్ చైర్మెన్ మధు రాజేందర్ కౌన్సిలర్ సిరిగిరి రామ్ చంద్రం ముస్లిం నాయకులు మత పెద్దలు సర్వర్ పాషా ,అక్రమ్ ,నవాబ్ ఖాన్ ,వీర్ ముహమ్మద్ , అంజాద్ పాషా తదితరులు పాల్గొన్నారు

రాజీవ్ గాంధీ అడుగుజాడల్లో నడవాలి

వేములవాడ, మే 21 (నేటినిజంప్రతినిధి):స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి నిర్వహించడం జరిగింది. గురువారం స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతి చందుర్తి మండల కేంద్రంలో రాజీవ్ గాంధీ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి దేశాభివృద్ధిలో రాజీవ్ గాంధీ చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు, ఈ సందర్భంగా వేములవాడ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రధానంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని ఈ దేశానికి అందించిన మహోన్నత వ్యక్తి రాజీవ్ గాంధీ అని, మహాత్మా గాంధీ కలలు కన్న గ్రామ స్వరాజ్యాన్ని ఆచరణలోకి తీసుకువచ్చిన ఘనత రాజీవ్ గాంధీ దేనని, పంచాయతీ రాజ్ చట్టానికి ప్రాణం పోసి నేరుగా పంచాయతీలకు అధికారాలు బదలాయించి గ్రామీణ పాలన వ్యవస్థను బలోపేతం చేశారని అన్నారు. పంచాయతీరాజ్ చట్టం లోని 73,74 చట్టాలకు సవరణ చేసి గ్రామ స్వరాజ్యం వర్ధిల్లే విధంగా నిర్ణయాలు తీసుకున్న మహానీయుడని కొనియాడారు.

18 సంవత్సరాలకు ఓటు హక్కు కల్పించి భారత జాతి నిర్మాణంలో యువకులకు క్రియాశీలకం చేసిన ఘనత రాజీవ్ గాంధీదే అని ఆది శ్రీనివాస్ కొనియాడారు. జాతీయ విద్యా విధానం అమలు చేసి అక్షరాస్యత దిశగా దేశాన్ని ముందుకు నడిపిన విద్యా వేత్త అని, ప్రపంచ శాంతికి తన వంతు కృషి చేసి తన ప్రాణాలను పణంగా పెట్టిన ఆదర్శమూర్తి రాజీవ్ గాంధీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో చందుర్తి జడ్పీటీసీ నాగం కుమార్ ,కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి దినోత్సవ వేడుకలు

వేములవాడ, మే 21 (నేటినిజం ప్రతి నిధి):వేములవాడ పట్టణంలో స్వర్గీయ మాజీ ప్రధాన మంత్రి రాజీవ్ గాంధీ 29 వర్ధంతి వేడుకలను పట్టణ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని తిప్పాపూర్ బస్టాండ్ ఏరియా లోని రాజీవ్ గాంధీ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సాగరం వెంకట స్వామి మాట్లాడుతూ రాజీవ్ గాంధీ భారత దేశానికి ఎనలేని సేవలు చేసిన గొప్ప నాయకులని, బ్యాంకులను జాతీయం చేయించిన ఘనత రాజీవ్‌గాంధీకే దక్కిందని అలాగే దేశంలో ఐటి రంగాన్ని ప్రవేశపెట్టి ంది రాజీవ్‌గాంధీ నని అలాగే ఈ దేశంలో పేద ప్రజలు ఉండొద్దనే ఉద్దేశంతో పేద ప్రజలకోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత రాజీవ్‌గాంధీ దేనని వారు అన్నారు. రాజీవ్‌గాంధీ ఎదుగుదలను చూసి ఓర్వలేక కొన్ని స్వార్థ రాజకీయ శక్తులు పొట్టన పెట్టుకోవడం జరిగిందని అలాగే ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త రాజీవ్‌గాంధీ ఆశయాలు కొనసాగించాలని ఈ సందర్భంగా తెలియజేశారు .ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు చంద్రశేఖర్ నాయకులు భాగ్యలక్ష్మి కనికరపురాకేశ్ , తదితరులు పాల్గొన్నారు.

ఏం ఘనకార్యం సాధించారని సంబరాలు: యనమల

అమరావతి,మే21(ఆర్ఎన్ఎ): వైసీపీ ఏడాది పాలనపై సంబరాలు, వారోత్సవాలు జరుపుకోవడం హాస్యాస్పదమని టీడీపీ సీనియర్ నేత, మాజీమంత్రి యనమల రామకృష్ణుడు తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏడాదిలో ఏం ఘనకార్యాలు సాధించారని సంబరాలు చేసుకుంటున్నారని ప్రశ్నించారు. పేదల సంక్షేమ పథకాలు రద్దు చేసినందుకా సంబరాలు? అని నిలదీశారు. ఏడాదిలో ఎంత ఖర్చు చేశారో శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పోతిరెడ్డిపాడును ఆపేయాలని ఎన్జీటీ చెప్పడం ప్రభుత్వ నిర్వాకమే అని మండి పడ్డారు. వైసీపీ ఏడాది పాలనలో రాష్ట్రానికి తీరని అన్యాయం జరిగిందని యనమల వ్యాఖ్యానించారు.

విద్యుత్ ఛార్జీల పెంపుపై టిడిపి ఆందోళన

తక్షణం పెంచిన టారిఫ్‌లను రద్దు చేయాలని డిమాండ్
బాబు పిలుపుతో ఎక్కడికక్కడే నేతల నిరసన దీక్షలు

విజయవాడ,మే21(ఆర్ఎన్ఎ): టిడిపి అధినేత చంద్రబాబు పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్తంగా పార్టీ శ్రేణులు విద్యుత్ ఛార్జీల పెంపును నిరసిస్తూ ఎక్కడికక్కడే దీక్షలకు దిగారు. కొందరు నేతలు తమ ఇళ్లనే దీక్షా వేదికలుగా చేసుకున్నారు. వైకాపా ప్రభుత్వ తీరును తప్పుపడుతూ, పెంచిన చార్జీలను రద్దు చేయాలన్నారు. విద్యుత్ చార్జీల పెంపును నిరసిస్తూ టీడీపీ నేతలు కళా వెంకట్రావు, కేశినేని శ్వేత దీక్షకు పూనుకున్నారు. ఈ సందర్భంగా కళా వెంకట్రావు మాట్లాడుతూ.. లాక్‌డౌన్ సమయంలో కరెంట్ బిల్లులను మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. కరెంట్ బిల్లుల పెంపులో దొంగ లెక్కలు చెబుతున్నారన్నారు. పాత టారిఫ్ ప్రకారమే విద్యుత్ బిల్లులను వసూలు చేయాలన్నారు. విద్యుత్ చార్జీల పెంపుపై ప్రభుత్వ తీరును ప్రజలు అసహ్యించుకుంటున్నారన్నారని కళా వెంకట్రావు పేర్కొన్నారు. విద్యుత్ ఛార్జీల పెంపును నిరసిస్తూ టీడీపీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి మాజీ ఎమ్మెల్యే ఈరన్న ఆధ్వర్యంలో అనంతపురం జిల్లా మడకశిరలో నిరసన దీక్ష జరిగింది. అనంతరం తిప్పేస్వామి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం సామాన్య ప్రజల నడ్డివిరిచే చర్యలకు పూనుకుందని ఆయన విరుచుకుపడ్డారు. పెంచిన విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ప్రభుత్వం అధికారం చేపట్టినప్పటి నుంచి ప్రతి పథకాన్ని రద్దు చేస్తోందన్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే ఈరన్న మాట్లాడుతూ.. పనులేక మధ్య తరగతి కుటుంబాలు ఒడిదుడుకులకు లోనవుతున్నాయన్నారు. ఈ తరుణంలో కరెంట్ ఛార్జీలు పెంచడం భావ్యం కాదన్నారు. కరోనా నివారణ చర్యలు పకడ్బందీగా చేపట్టాలని ప్రభుత్వానికి సూచించారు. ప్రభుత్వం మొద్దు నిద్ర వదిలి పాలన సాగించాలని ఈరన్న పేర్కన్నారు. మద్యం రెట్లు పెంచితే తాగరని అన్నారు.. ఇప్పుడు విద్యుత్ రేట్లను సైతం పెంచారు.. దీనికేంటి అర్థం? అంటూ ఎమ్మెల్యే వాసుపల్లి గణేశ్ కుమార్ విశాఖలో మండిపడ్డారు. బాబు హయాంలో విజన్ ఉండేదని... ఇపుడు అది లేదన్నారు. పేదల విద్యుత్ చార్జీలు మొత్తం రద్దు చేయాలని గణేశ్ కుమార్ డిమాండ్ చేశారు. ప్రతి పేద కుటుంబానికి రూ.5 వేలు ఇవ్వాలని ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు డిమాండ్ చేశారు. చార్జీలు పెంచడం దురదృష్టకరవన్నారు. బాబు చేపట్టిన విద్యుత్ సంస్కరణలను అందరూ ప్రశంసించారన్నారు. చంద్రబాబు హయాంలో మిగుల విద్యుత్ ఉండేదన్నారు. నవరత్నాలుకు ఎక్కడ నుంచి డబ్బులు తెస్తారని ఎమ్మెల్సీ ప్రశ్నించారు. పర్యావరణాన్ని పరిరక్షించే మడ భూములు కూడా అమ్మేస్తున్నారన్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే అనిత మాట్లాడుతూ.. పెంచిన విద్యుత్ చార్జీలు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఇంటి అద్దె 5 వేలు ఉంటే... కరెంట్ బిల్లు 6 వేలు వచ్చిందన్నారు. జగన్ పొలిటికల్ లీడర్ కాదని.. వ్యాపారి అని అనిత పేర్కొన్నారు. పెంచిన విద్యుత్ బిల్లులకు నిరసనగా పాడేరు టీడీపీ మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి తన నివాసం వద్ద దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో పెంచిన విద్యుత్ ఛార్జీలను తగ్గించాలని డిమాండ్ చేశారు. లాక్‌డౌన్ మూడు నెలల పాటు విద్యుత్ బిల్లులు మాఫీ చేయాలన్నారు. కొత్త స్లాబ్‌ను పూర్తిగా రద్దు చేసి వచ్చే నెల నుండి పాత స్లాబ్ ప్రకారం విద్యుత్ బిల్లులు వసూళ్లు చేయాలని గిడ్డి ఈశ్వరి డిమాండ్ చేశారు. ఈ విపత్కర సమయంలో విద్యుత్ చార్జీల పెంపుపై విపక్ష టిడిపి శ్రేణులు భగ్గుమంటున్నాయి. విద్యుత్ చార్జీల పెంపుపై ఎమ్మెల్యే కింజారపు అచ్చెన్నాయుడు నిరసన దీక్షకు పూనుకున్నారు. విద్యుత్ చార్జీల పెంపుపై రాష్ట్ర వ్యాప్త నిరసనలకు టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు పిలుపునిచ్చిన నేపథ్యంలో నేటి ఉదయం అచ్చన్నాయుడు తన స్వగ్రామమైన కోటబొమ్మలి మండలం నిమ్మడ గ్రామంలోని తన స్వగృహంలో దీక్షకు దిగారు. లాక్‌డౌన్ పీరియడ్ కరెంటు బిల్లులు రద్దు చెయ్యాలని డిమాండ్ చేశారు. పాత స్లాబు విధానమే కొనసాగించాలి అనే నినాదాలతో నిరసన దీక్ష చేపట్టారు.

కేంద్రప్యాకేజీపై విమర్శల వెల్లువ

కేంద్రం తీరుపై మండిపడ్డ టిఆర్ఎస్
బిజెపి విమర్శలను తిప్పికొట్టిన నేతలు

హైదరాబాద్,మే20(ఆర్ఎన్ఎ): కోవిడ్ -19 సంక్షోభాన్ని అధిగమించడానికి కేంద్రప్రభుత్వం ప్రకటించిన రూ.20.97 లక్షల కోట్ల ఆర్థిక ఉద్దీపన ప్యాకేజీ తక్షణ సమస్యలను తీర్చలేకపోతోందని టిఆర్ఎస్ చేసిన విమర్శలు ఇప్పుడు ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. సిఎం కెసిఆర్ ఈ ప్యాకేజీని దగా అని వర్ణించారు. దీంతో లాభం లేదన్నారు. ఇది ఫెడరల్ వ్యవస్థకు విఘాతమని అన్నారు. అలాగే దీనివల్ల కేంద్ర పెత్తనం ప్రస్ఫుటమయ్యిందన్నారు. రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బి.వినోద్ కుమార్, ఆర్థికమంత్రి హరీష్ రావులు కూడా కేంద్రం తీరుపై ఘాటుగానే స్పందించారు. కేంద్రం ఇచ్చే ముష్టి మాకొద్దని సిఎం కెసిఆర్ గట్టిగనే అన్నారు. దీనిపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కూడా ఎదురుదాడికి దిగారు. అలాగే బిజెపి నేతలు కూడా కెసిఆర్ తీరును తప్పుపట్టారు. మొత్తంగా ఇప్పుడు వ్యవహరాం ఉద్రిక్తంగా మారింది. లాక్‌డౌన్ విషయంలో కేంద్రాన్ని సమర్థిస్తూ వచ్చిన కెసిఆర్, అనూహ్యంగా ప్యాకేజీపై మాత్రం ఆగ్రహం వ్యక్తం చేశారు. కరోనా కష్టకాలంలో వలస కార్మికులను గాలికొదిలేసిన కేంద్రప్రభుత్వం, వారిని రైళ్లలో తరలించేందుకు రాయితీలిచ్చినట్టు గొప్పలు చెప్పుకుంటున్నదని రాష్ట్ర ప్రణాళికాసంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్ విమర్శించారు. కేంద్రమంత్రులు పీయూష్ గోయల్, నిర్మలా సీతారామన్, కిషన్‌రెడ్డి ఒక అబద్ధాన్ని పదేపదే చెప్పి దాన్ని నిజమని నమ్మించే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు.

కార్మికులు స్వస్థలాలకు వెళ్లేందుకు తీవ్ర కష్టాలు పడుతున్నా రైల్వేశాఖ రైలు టికెట్లలో పైసా కూడా రాయితీ ఇవ్వలేదని ఆయన ఆగ్రహం వ్యక్తంచేశారు. తెలంగాణ ప్రభుత్వం సొంత ఖర్చులతో కార్మికులకోసం రైళ్లను ఏర్పాటుచేయటమే కాకుండా, వారికి ఆహారం, తాగునీరు కూడా ఉచితంగా అందించిందని గుర్తుచేశారు. వలస కార్మికులను స్వస్థలాలకు పంపించడంలో కేంద్ర ప్రభుత్వం, రైల్వేశాఖ మానవత్వం లేకుండా దారుణంగా వ్యవహరిస్తున్నాయని వినోద్‌కుమార్ దుయ్యబట్టారు. కార్మికులకు 85 శాతం ప్రయాణ ఖర్చులు భరిస్తున్నట్లు కేంద్రమంత్రులు చెప్పడం పచ్చి అబద్ధమని స్పష్టంచేశారు. ఇకపోతే ప్యాకేజీ జిడిపిలో 10 శాతం అని ప్రభుత్వం పేర్కొందని, అయితే జిడిపిలో 1 శాతానికి సమానమని రేటింగ్ ఏజెన్సీ ఫిచ్ సొల్యూషన్స్ పేర్కొంది. రూ.20 లక్షల కోట్లు లేదా జిడిపిలో 10 శాతం ఆర్థిక ఉద్దీపన ప్యాకేజీని ప్రధాని నరేంద్ర మోడీ 12న ప్రకటించారు. ఈ ప్యాకేజీని ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ఐదు విడతలుగా ప్రకటనలు చేశారు. ప్యాకేజీలో సగం ఆర్థిక చర్యలతో ముడిపడి ఉంది, వీటిని ముందుగా ప్రకటించారు. అదే సమయంలో రిజర్వ్ బ్యాంక్ ద్రవ్య లభ్యత ప్రకటనలు కూడా ప్యాకేజీలో భాగంగా కలిపారని ఫిచ్ సొల్యూషన్స్ నివేదిక తెలిపింది. ఫిచ్ నివేదిక ప్రకారం కోవిడ్ 19 సంక్షోభం నేపథ్యంలో -ఆర్థిక విస్తరణకు కేంద్ర ప్రభుత్వం విముఖత చూపిస్తోంది. 2020-21లో దేశ ఆర్థిక వృద్ధి రేటు 1.8 శాతంగా ఉంటుందని అంచనా. భారత ఆర్థిక వ్యవస్థలో సంక్షోభం పెరుగుతోంది, ఎందుకంటే కోవిడ్ -19కు వ్యాప్తి ఒక వైపు పెరుగుతోంది. మరోవైపు దేశీయ, ప్రపంచ డిమాండ్ కూడా బలహీనంగా ఉందని ఫిచ్ వెల్లడించింది. ఉద్దీపనలు ఉన్నా ఆర్థిక వ్యవస్థ ప్రమాదం ఎక్కువగా ఉందని భావిస్తున్నామని, ఆర్థిక లోటు కట్టడికి ప్రభుత్వం ఎక్కువ ఖర్చు చేయాల్సిన అవసరం ఉంటుందని సంస్థ తెలిపింది. మే 13 నుంచి 17 మధ్య చేసిన ప్యాకేజీ ప్రకటనలలో ప్రభుత్వం రుణ హామీలతో పాటు నియంత్రణ సంస్కరణలు చేసింది. తిరిగి చెల్లించే వ్యవధిలో పొడిగింపు మొదలైనవి ఉన్నాయి. అయితే ప్యాకేజీ కింద కొత్త వ్యయం జిడిపిలో కేవలం ఒక శాతం మాత్రమే. రేటింగ్ ఏజెన్సీ ప్రకారం, ఈ ప్యాకేజీ ఆర్థిక వ్యవస్థ తక్షణ సవాళ్లను ఎదుర్కోలేకపోయింది. అందువల్ల 2020-21 ఆర్థిక సంవత్సరానికి కేంద్రం, సంయుక్త స్థాయిలో లోటు అంచనాలను వరుసగా ఏడు శాతం, 11 శాతానికి పెంచుతున్నామని ఫిచ్ తెలిపింది. ఇంతకు ముందు ఈ అంచనా వరుసగా 6.2 శాతం, తొమ్మిది శాతంగా ఉంది.

అమెరికాలో విమర్శలకు గురవుతున్న ట్రంప్

కరోనా విషయంలో జాగ్రత్తలు తీసుకోలేదన్న ఆరోపణలు
కరోనా వైరస్‌పై దర్యాప్తులో తేలనున్న చైనా వ్యవహారం

వాషింగ్టన్,మే21(ఆర్ఎన్ఎ): అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ పరిస్థితి దారుణంగా వుంది. చైనాను అనుమానిస్తూ ఆయన చేసిన ప్రకటనకు స్వదేశంలో ఇంతవరకూ పెద్దగా మద్దతు దొరక్కపోయినా ప్రపంచ ఆరోగ్య సంస్థలో క్రమేపీ అన్ని దేశాలూ గొంతు కలిపాయి. అమెరికా అంటువ్యాధుల నిపుణుడు, ట్రంప్ ఏర్పాటు చేసిన కరోనావైరస్ టాస్క్‌ఫోర్స్ సభ్యుడు అయిన ఆంథోనీ ఫాసి ఈ వైరస్ మానవ సృష్టి అని చెప్పడానికి ఆధారాల్లేవని ట్రంప్ సమక్షంలోనే మొదట్లోనే నిర్మొహమాటంగా చెప్పారు. ట్రంప్ అనుభవ రాహిత్యం వల్లనే అమెరికా భారీ మూల్యం చెల్లించుకుందని నల్లజాతి నాయకుడు జాక్సన్ విమర్శలు గుప్పించారు. వైరస్ జన్యు చిత్రపటాన్ని అధ్యయనం చేస్తే ఇది జంతువుల ద్వారా వ్యాపించింది తప్ప, కృత్రిమంగా రూపొందలేదని తేలిందంటున్నారు.

అత్యంత కీలకమైన జాతీయ ఇంటెలిజెన్స్ విభాగం డైరెక్టర్ కార్యాలయం సైతం ఈ నెల మొదట్లో ఈ మాటే చెప్పింది. వారి అభిప్రాయాలతో నిమిత్తం లేకుండానే ప్రపంచ ఆరోగ్య సంస్థకు తమ వాటా నిధులను నిలిపేస్తున్నట్టు ట్రంప్ ప్రకటించారు. ఇదిలావుంటే మొత్తంగా వైరస్ వ్యాప్తిపై విచారణ జరగాలన్న అమెరికా పంతం నెగ్గింది. చైనాపై ముందునుంచి అనుమానాలు వ్యక్తం చేస్తున్న ట్రంప్ ఎట్టకేలకు తనపంతాన్ని నెగ్గించుకున్నారు. కరోనా వైరస్ వ్యాప్తి విషయంలో చైనాకు అనుకూలంగా వ్యవహరిస్తున్నదని డబ్ల్యూహెచ్‌వోపై కారాలు మిరియాలు నూరుతున్న ట్రంప్.. ఆ సంస్థకు తాజాగా అల్టిమేటం జారీ చేశారు. చైనా చేతుల్లోంచి బయటపడి స్వతంత్రంగా వ్యవహరించకపోతే సంస్థ నుంచి వైదొలుగుతామని హెచ్చరించారు. 30 రోజుల్లోగా తన విధానాన్ని మార్చుకోకపోతే డబ్ల్యూహెచ్‌వోకు నిధులను శాశ్వతంగా నిలిపివేస్తామని ఆ సంస్థ డైరెక్టర్ టెడ్రోస్‌కు సోమవారం రాసిన లేఖలో స్పష్టంచేశారు. 'కొవిడ్-19 విషయంలో మీరు, మీ సంస్థ పదేపదే చేస్తున్న తప్పుల కారణంగా ప్రపంచం భారీ మూల్యం చెల్లిస్తున్నది. వచ్చే 30 రోజుల్లో స్థిరమైన చర్యలు తీసుకోకపోతే తాత్కాలికంగా నిలిపేసిన మా నిధులను శాశ్వతంగా రద్దుచేస్తాం. సంస్థలో మా సభ్యత్వం గురించి కూడా పునరాలోచిస్తాం' అని హెచ్చరించారు. డబ్ల్యూహెచ్‌వోకు అమెరికా ఏటా 500 మిలియన్ డాలర్ల విరాళం ఇస్తున్నది.

కరోనా విషయంలో సంస్థ తీరుపై గుర్రుగా ఉన్న ట్రంప్ ఇటీవలే ఆ నిధులను తాత్కాలికంగా నిలిపేశారు. ఇక విచారణ జరిగితే వైరస్ వ్యాప్తిక ఇకారణాలు తెలుస్తాయి. దర్యాప్తు మొదలైతే దాని ముందు హాజరై జవాబిచ్చుకునే బాధ్యత చైనాపైనే వుంటుంది. వైరస్ ఆనవాళ్లు ముందుగా ఆ దేశంలోని వుహాన్‌లో బయటపడ్డాయి గనుక జరిగిందేమిటో, తన వంతుగా తీసుకున్న చర్యలేమిటో, దాన్ని అదుపు చేయడంలో మొదట్లో ఎందుకు విఫలం కావాల్సివచ్చిందో అది వివరిం చకతప్పదు. వాస్తవానికి మొదట్లో దర్యాప్తు ఎందుకంటూ చైనా అభ్యంతర పెట్టింది. కానీ కరోనా మహమ్మారి విషయంలో ప్రపంచ ఆరోగ్య సంస్థ స్పందించిన తీరు, ఆ వైరస్ పుట్టుక తెలుసు కోవడానికి నిష్పాక